


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 17 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 240 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో నేడు పోలింగ్



# గల్ఫ్ కార్మికులకూ బీమా ఇస్తాం.. సీఎం కేసీఆర్



**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే గల్ఫ్ కార్మికులకు కూడా బీమా సదుపా యం వర్తింపజేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చా రు. బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చేందుకు ప్రస్తుతం ఉన్న కటాఫ్ తేదీని ఎత్తివేసి కొత్తవారికి కూడా పెన్షన్ వర్తింపజేస్తామని భరోసా ఇచ్చారు. గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్, బోథ్, నిజామాబాద్ రూరల్, నర్సాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్‌రెడ్డితోపాటు నిజామాబాద్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీఎం కేసీఆర్.. గల్ఫ్ కార్మికులకు కూడా బీమా వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. దేశంలో 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉండగా ఎక్కడాలేని విధంగా బీడీ కార్మికులతోపాటు ఆ రంగం లో పనిచేస్తున్న ప్యాకర్లు, టేకేదార్లకు కూడా పెన్షన్ ఇస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చామని, మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత గిరజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇస్తామని భరోసా ఇచ్చారు.

కాంగ్రెస్, బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు

కాంగ్రెస్, బీజేపీకి ఓట్లడిగే హక్కే లేదని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఒకటి తెలంగాణను ముం చిందని, బీజేపీ తెలంగాణ అడిగిన ఏ ఒక్కటీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నదని ధ్వజమెత్తారు. మతపిచ్చి లేపే బీజేపీని చెత్తకుప్పలో పడేయాలని, కాంగ్రెస్ దుష్ప్రచారాలను నమ్మొద్దని కోరారు.

పింఛన్‌ను రూ.5 వేలకు పెంచుతాం..
బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన కోసమని, అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామని ఇదంతా కండ్ల ముందే జరిగిందని సీఎం కేసీఆర్ వివరించారు. మొక్కుబడిగా కాకుండా సామాజిక, ప్రభుత్వ బాధ్యతగా విధివంచితులు, వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు ఇస్తున్నామని, ఎన్నికల తరువాత ఆ మొత్తాన్ని రూ.5 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, కంటివెలుగు, అమ్మ ఒడి వాహనాలను ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ఉదహరించారు. నీటి తీరువా రద్దు చేశామని, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తున్నదని వివరించారు. వ్యవసాయాన్ని స్థిరీకరించడంతో రాష్ట్రం బాగుపడిందని చెప్పారు.
ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉండే ఆయుధం ఓటు. రాయేదో, రత్నమేదో గుర్తించి ఓటేయాలి. అప్పుడే ప్రజలకు లాభం జరుగుతుంది. మంచి ప్రభుత్వం రాకుంటే ప్రజలకు చెడు జరుగుతుంది. కాంగ్రెస్






50 ఏండ్ల పాలన, బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనను బేరీజు వేయాలి. దీనిపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో చర్చ పెట్టాలి.

రైతుబంధు కావాలా? రాబందు కావాలా..?
కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. ప్రజలు కట్టే పన్నులను రైతుబంధు ద్వారా వేస్టు చేస్తున్నామని అనాలోచితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతబంధు ఉండాలా? వద్దా? అని ప్రశ్నించారు. రైతబంధు ఉండాలన్నా, అది రూ.16 వేలకు పెరగాలన్నా బీఆర్ఎస్ గెలవాలని పిలుపునిచ్చారు. పీసీసీ అధ్యక్షుడు 24 గంటల కరెంటు వృథా అని మాట్లాడుతున్నారని, అధికారంలోకి వస్తే 3 గంటల కరంటే ఇస్తామంటున్నారని నిప్పులు చెరిగారు. 'మూడు గంటల కరెంటుతో పొలం ఎట్ల పారతదని అంటే రైతుల దగ్గర 10 హెచ్‌పీ మోటర్ ఉండాలని చెప్తున్నారు. మరి 10 హెచ్‌పీ మోటర్లు ఎవరు కొనిస్తరు?' అని ప్రశ్నించారు. కరెంటు కావాల్నా? కాంగ్రెస్ కావాల్నా? రైతుబంధు కావాల్నా? రాబంధు కావాల్నా? అనేది రైతులు నిర్ణయించుకోవాలని తెలిపారు.

కాళేశ్వరంతో నర్సాపూర్ వజ్రపు తునక
గతంలో నర్సాపూర్‌లో మూడు, నాలుగురోజులకు ఒకసారి నీళ్లు వచ్చేవని, నేడు కోమటిబండ లింక్ ద్వారా 24 గంటలు నీళ్లు వస్తున్నాయని సీఎం కేసీఆర్ వివరించారు. కాంగ్రెస్ హయాంలో మంజీరా, హల్దీ నదులపై చెక్‌డ్యామ్‌లు కట్టకూడదని బ్యాన్ చేశారని గుర్తుచేశారు.

## తీవ్ర వాయుగుండంగా అల్పపీడనం

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం**
**విశాఖ, పారాదీప్‌కు మధ్యన కేంద్రీకృతం**
**మోంగ్లా వద్ద తీరం దాటనున్న వాయుగుండం**



**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షరం న్యూస్):**
పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారినట్లు భార త వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. 6 గంటల నుంచి ఉత్తర ఈశాన్య దిశగా గంటకు 18 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ వాయుగుండం.. ప్రస్తుతం ఏపీలోని విశాఖపట్నానికి ఆగ్నేయంగా 380 కి.మీ, ఒడిశాలోని పారాదీప్‌కు 380 కి.మీ, పశ్చిమబెంగాల్‌లోని దిఘాకు నైరుతిగా 530 కి.మీ, బంగ్లాదేశ్‌లో ఖెపుపరాకు 630 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు ఐఎండీ వివరించింది.

## కాంగ్రెస్ వస్తే పెట్టుబడులు బంద్

**హస్తం పార్టీతో పరిపాలనలో అస్థిరత**
**అభివృద్ధి, సంక్షేమం మా కులమతాలు**
**111 జీవోపై మాట నిలుపుకున్నాం**
**రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి**
**వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల రోడ్‌షోలో మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెట్టుబడులు ఆగిపోతాయని, అస్థిరపాలన మొదలవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. తొమ్మిదిన్నరేండ్లలో 10 లక్షల ఐటీ ఉద్యోగాలు వచ్చాయని, రియల్ ఎస్టేట్, నిర్మా ణ, హాస్పిటాలటీ రంగాలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వికారాబాద్ మరిపల్లి, చేవెళ్ల, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ అభ్యర్థులు మెతుకు ఆనంద్, కాలె యాదయ్య, మాధవరం కృష్ణారావు,



## ఫిబ్రవరిలో ఇండోనేషియాలో ప్రపంచ చేనేత సదస్సు



## ఈసీ అనుమతిస్తే వారంలోపే రుణమాఫీ

**ఇప్పటికే 80 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తింపు**
**బీఆర్ఎస్ గెలిచిన వెంటనే రైతుబంధు 16 వేలు చేస్తాం**
**ధరణి పోర్టల్ వద్దన్నోళ్లన్ని బంగాళాఖాతంలో కలపాలి**
**ప్రతిపక్ష పార్టీలకు స్పష్టమైన ఎజెండా లేకే బూతులు**
**అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
**నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో మంరత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షరం న్యూస్):**
ఎన్నికల కమిషన్‌నుంచి అనుమతి రాగానే వారంలోపే రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఒకవేళ అనుమతి రాకుంటే డిసెంబర్ 3 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రుపాయి



# గల్ఫ్ కార్మికులకూ బీమా ఇస్తాం.. సీఎం కేసీఆర్

బీఆర్ఎస్ ప్రభు త్వం వాటి మీద చెక్‌డ్యామ్‌లు కడితే ఈ రోజు అవి జీవనదుల్లా మారాయని వివరించారు. కాళేశ్వరం కాల్వ పూర్తయితే నీటిసౌకర్యం వచ్చి నర్సాపూర్ వజ్రపు తునకవుతుందని తెలిపారు. పిల్లుట్ల కెనాల్ ప్రారంభోత్సవానికి తానే స్వయంగా వస్తానని హామీ ఇచ్చారు. దౌల్తాబాద్, కాసర్లను మున్సిపాలిటీ చేస్తామని, రంగపేటను మండలంగా చేస్తామని, రంగంపేట డిగ్రీ కాలేజీని మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల అభీష్టం మేరకు హత్నూర్ మండలంలోని గ్రామాలను జిన్నారంలో కలపుతామని, ఐటీఐ కాలేజీని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ సీనియర్ నేత మదన్‌రెడ్డి తనకు చిరకాల మిత్రుడని, భవిష్యత్‌లోనూ ఆయనకు సముచితస్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం సునీతాలక్ష్మారెడ్డికి టికెట్ ఇచ్చామని, ఇద్దరి సమన్వయంతో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పచ్చిఅబద్ధాలు చెప్పడంలో కాంగ్రెసోళ్లు మొనగాళ్లు. అసైన్డ్‌భూములను గుంజుకుంటున్నామని దుష్ప్రచారం చేస్తున్నారు. ఎవరైనా గుంజుకుంటరా? సాధ్యమా? మా మ్యానిఫెస్టోలోనే చెప్పాం. అసైన్డ్‌భూములకు కొంతకాలం దాటిన తరువాత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించాం. దళిత, గిరిజన ఎమ్మెల్యేలు కూడా కావాలని కోరారు. ఎన్నికల తరువాత పట్టాలు చేసి హక్కులు కల్పిస్తాం.
అసైన్డ్‌భూములు ఎటూ పోవు. అసత్య ప్రచారాలను నమ్మకూడదు.

రాష్ట్రాన్ని ఒక దరికి తెచ్చాం

'14 ఏండ్లు పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. ప్రజలు ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే పదేండ్ల పాలనలో సాగు, తాగునీళ్లు, కరెంటు సమస్యలను పరిష్కరించాం. కులమతాలకు అతీతంగా ఎవరి అవసరాలకు అనుగుణంగా వారిని ఆదుకుంటున్నాం. ఒక ప్రణాళికతో మంచి పద్ధతుల్లో రాష్ట్రాన్ని ఒక దరికి తెచ్చాం. ఇప్పుడు దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది. దానికోసం ఒక్క కేసీఆరే కాకుండా మీరు కూడా కొట్లాడాల్సిన అవసరం ఉన్నది. ఈ ఎన్నికల్లో మీరే కొట్లాడాలి' అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

అనిల్‌జాదవ్‌ను ఆశీర్వదించాలి

కాంగ్రెస్ పాలనలో బోథ్ ప్రజలు అనుభవించిన బాధలు తనకు తెలుసని, చీటికి మాటికి కర్ఫ్యూ ఉండేదని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. ఈ పదేండ్లలో ఒక్కసారి కూడా కర్ఫ్యూ లేదని చెప్పారు. తెలంగాణలో ప్రజాస్వామ్య ప్రభుత్వం పాలిస్తున్నదని తెలిపారు. బోథ్ నియోజకవర్గంలోని ముక్రాకే సర్పంచ్ మీనాక్షి అద్భుతమైన ప్రగతిని సాధించారని, జాతీయ స్థాయిలో అవార్డు తెచ్చి తెలంగాణ రాష్ట్రం పేరునే నిలబెట్టిన బిడ్డ మీనాక్షి అని కొనియాడారు. బోథ్ నియోజకవర్గంలో సుమారు 10 వేల ఎకరాలకు పోడు పట్టాలిచ్చామని చెప్పారు. 'నన్ను ఎవరూ అడగలేదు. నేనే సర్వే చేయించిన. కుంటాలవాగు మనదగ్గరి నుంచే పోతది. ఇకడ కుప్టి రిజర్వాయర్ కట్టాలి. ఈ టర్మ్‌లో కుప్టి రిజర్వాయర్‌ను మొదలుపెట్టించి పూర్తి చేయించే బాధ్యత నాది' అని భరోసా ఇచ్చారు. అనిల్‌జాదవ్‌ను గెలిపిస్తే నెలరోజుల్లోనే బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తామని, డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తామని, కోల్డ్‌స్టోరేజీ పెట్టిస్తామని హామీ ఇచ్చారు. చనాకా, కోరాట కూడా పూర్తవుతున్నదని, పిప్పల్‌కోట్ రిజర్వాయర్‌కు పెన్‌గంగ నీళ్లు తీసుకొస్తే నీళ్లు పుష్కలం అవుతాయని, ఆ బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. 'అనిల్‌జాదవ్ యువకుడు. మంచివ్యక్తి. ప్రజల మనిషి. అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తి' అని సీఎం కేసీఆర్ ప్రశంసించారు. పక్క నియోజకవర్గంలోనే జోగు రామన్న ఉంటారని, ఆయన పరపతి కూడా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నిజాం రాజులు ప్రాజెక్టులు కట్టారు. చెరువులు తవ్వారు. అనాటి నుంచి హిందువులు, ముస్లింలు దశాబ్దాలుగా కలిసి ఉంటున్నారు. అలాగే ఉండాలి. మతపిచ్చి లేపే బీజేపీని చెత్తకుప్ప మీద పడేయాలి. బీజేపీకి ఓటేస్తే వేస్టు. కాంగ్రెస్‌కు ఓటేస్తే అంతకన్నా వేసు.

మతపిచ్చి లేపే బీజేపీని చెత్తకుప్ప మీద పడేయాలి

బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదని, పదేండ్లలో తెలంగాణకు ఒక్క నవోదయ, మెడికల్ కాలేజీ ఇవ్వని ఆ పార్టీకి ఒక్క ఓటు కూడా వెయ్యొద్దని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. 'బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నరు? గడ్డికోత్తున్న. బీజేపీ ఎంపీలు నోరు తెరువరు. మోదీ ఒకటీ ఇవ్వడు. వీళ్లకు అడిగే దమ్ములేదు' అని నిప్పులు చెరిగారు. ఏ ముఖం పెట్టుకుని తెలంగాణలో బీజేపీ ఓట్లు అడుగుతున్నదో ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే హవా అని, కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే రానున్నదని, ఈ నేపథ్యంలో అసెంబ్లీనే కాదు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ అన్ని స్థానాలను బీఆర్ఎస్‌ను గెలిపించాలని, తెలంగాణ తడాఖా చూపాలని పిలుపునిచ్చారు.

జోగు రామన్నతోనే ఆదిలాబాద్ అభివృద్ధి

లోయర్ పెనుగంగా ప్రాజెక్టు పేరుతో ఆదిలాబాద్ ప్రజలను కాంగ్రెస్ 50 ఏండ్లపాటు ప్రతి ఎన్నికల సందర్భంలోనూ ఊరించిందని, వాగ్ధానాలకే పరిమితమైందని అని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. కానీ బీఆర్ఎస్ అభ్యర్థి జోగురామన్న పట్టుబట్టి చనాకా కోరాట బరాజ్ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. ఇప్పటికే పంప్‌హౌజ్‌లు, మెయిన్‌కాలువలు పూర్తయ్యాయని, డిస్ట్రిబ్యూటరీ కాల్వల పనులు కొనసాగుతున్నాయని తద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో పిప్పల్‌కోట్ రిజర్వాయర్‌ను లింక్ చేస్తే మరింత లబ్ధి చేకూరుతుందని చెప్పారు. గతంలో సాత్నాలా ప్రాజెక్టు ద్వారా 8 వేల ఎకారాలకు కూడా సాగునీరందలేదని, నేడు 20 వేల ఎకరాలకు ఇస్తున్నామని వెల్లడించారు. లక్ష్మీపూర్ రిజర్వాయర్‌ను కూడా బాగు చేశామని గుర్తుచేశారు. జోగురామన్న చాలా ఉత్తమమైన, సామాన్యమైన, ప్రజల్లో కలిసి ఉండే వ్యక్తని ప్రశంసించారు. ఆదిలాబాద్‌కు ఇప్పటికే ఇంజినీరింగ్, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలు తెచ్చారని తెలిపారు. ఆదిలాబాద్ అభివృద్ధి జోగు రామన్నతోనే సాధ్యమవుతుందని, మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ దవాఖానలు తెలంగాణ రాకముందు ఎలా ఉన్నాయో, ఇప్పుడు ఎలా ఉన్నాయో మనందరికీ తెలుసు. కిడ్నీ రోగులు డయాలసిస్ కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సివచ్చేది. అప్పట్లో డయాలసిస్ సెంటర్లు మూడు మాత్రమేఉండేవి.. తెలంగాణ ఏర్పాటు తరువాత వాటిని 103కు పెంచుకున్నాం. కిడ్నీ రోగులను కూడా రూ.2000 పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్నాం.

ప్రజా నాయకుడు గోవర్ధన్

బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజానాయకుడని, ప్రజల ఎమ్మెల్యే అని, ఆయన ఇం టినిండా ఎప్పుడూ పబ్లికే ఉంటారని సీ ఎం కేసీఆర్ కొనియాడారు. ఎంతమం ది వచ్చినా వాళ్ల పనులు చేసిపెట్టే వ్యక్త ని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. డిచ్‌పల్లి నియోజకవర్గంలో 50 తండాలను జీపీలుగా చేశామని, 3,085 ఎకరాల పోడుభూములు పంపిణీ చేశామని గుర్తుచేశారు. ఎన్నికల తర్వాత మిగిలిపోయిన పోడు భూములను పంపిణీచేస్తామని భరోసా ఇచ్చారు. ఎస్టీల రిజర్వేషన్ 10 శాతాని కి పెంచడంతో గిరిజన బిడ్డలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని చెప్పా రు. మంచిప్ప రిజర్వాయర్ పనులు త్వరలో పూర్తవుతాయని, ఇజ్రాయెల్ టెక్నాలజీతో మూడు ఎకరాలకు ఒక ఔట్‌లెట్ పెట్టి నీళ్లు అందజేస్తామని చెప్పారు. ఈ నీళ్లు బాల్కొండతోపాటు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి వస్తాయని, రిజర్వాయర్ నిర్వాసితులకు మంచి నష్ట పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.

మైనార్టీలను ఓటు బ్యాంకుగానే కాంగ్రెస్ వాడుకున్నది. మైనార్టీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పదేండ్లలో కేవలం రూ.900 కోట్లు ఖర్చు చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.12 వేల కోట్లు ఖర్చు చేసింది. మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేశాం. తద్వారా మైనార్టీ విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు.

వేముల సూచనతో బీమాపై ప్రకటన
ఉత్తర తెలంగాణలో ఎక్కువ మందికి లబ్ధి
గల్ఫ్ వెళ్లినవారి కుటుంబాల్లో హర్షాతిరేకాలు

నిజామాబాద్ జిల్లాలో ప్రజాఆశీర్వాద సభ సందర్భంగా జిల్లాకు చెందిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి.. ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లినవారికి సైతం బీమా కల్పిస్తే బాగుంటుందని చేసిన సూచనను ముఖ్యమంత్రి కేసీఆర్ మెచ్చుకున్నారు. వెంటనే సభా వేదికపైనే గల్ఫ్ వెళ్లినవారికి కూడా బీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ఇచ్చిన ఈ ఒక్క హామీతో ఉత్తర తెలంగాణలోని లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనున్నది. ముఖ్యంగా ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంత వాసులకు లాభం జరగనున్నది. సీఎం కేసీఆర్ హామీపై ఆయా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# కాంగ్రెస్ వస్తే పెట్టుబడులు బంద్

వివేకానంద తరఫున ప్రచారం చే శారు.
ఈ సందర్భంగా 8 చోట్ల కార్నర్ మీటింగ్‌లలో కేటీఆర్ మాట్లాడారు. మంచిచేసే ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని, కులమతాల మధ్య చిచ్చుపెట్టే మూకలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి తమ మతమని.. సంక్షేమం తమ కులమని పునరుద్ఘాటించారు. ఈ తొమ్మిదిన్నరేండ్లలో కులాల కుంపట్లు, మతాల మంటలు లేవని, హైదరాబాద్ అభివృద్ధే ల క్ష్యంగా బీఆర్ఎస్ పాలన సాగిందని వివరించారు. డబుల్ ఇండ్లు, పెన్షన్లు, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం, హైదరాబాద్ ప్రగతి, పురోగతి దిశలో సాగాలంటే కేసీఆర్ పాలన అవసరమని నొక్కి చెప్పారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన కాపు, కమ్మ, క్షత్రియ వర్గాలకు సైతం భూములు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. మరింత అభివృద్ధి జరగాలన్నా బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కేటీఆర్ కోరారు.
బీఆర్ఎస్ స్కీముల పార్టీ.. కాంగ్రెస్ స్కాముల పార్టీ. బీఆర్ఎస్ రైతుబంధు పార్టీ.. కాంగ్రెస్ రాబందుల పార్టీ. మళ్లీ వారిని తెచ్చుకుందామా? ఆగం కాకుండా ఆలోచించండి. బీజేపీ సన్నాసులకు మతం పేరిట చిచ్చుపెట్టుడు తప్ప మరేం తెల్వదు.
బీజేపీకి బీ టీం అయితే కేసులు ఎందుకు?
రాహుల్ వచ్చి బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం అంటారని, తమది బీటీం అయితే కేసులు ఎందుకు పెట్టారని కేటీఆర్ ప్రశ్నించారు. తమను బెదిరించారని, భయపెట్టారని పేర్కొన్న కేటీఆర్.. మెడ తెగినా ఢిల్లీకి తలవంచేది లేదని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ముస్లిం మైనార్టీలకు కేవలం 230 కోట్లు ఖర్చు చేస్తే, కేసీఆర్ ప్రభుత్వం 12 వేల కోట్ల ను ఖర్చు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసిందని విమర్శించారు. రాష్ట్రంలో మూడెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులు ఎవరూ లే రని, వారికి 3 గంటల కరెంటు సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటారు చాలన్న రేవంత్ వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. కాంగ్రెస్ కావాలో? కరెంటు కావాలో? ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు.

హామీలన్నీ నెరవేర్చుతున్నాం

రంగారెడ్డి జిల్లాలో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న 111జీవో ఎత్తేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. 111 జీవో ఎత్తివేతతో చేవెళ్ల, మొయినాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల రైతులందరికీ లాభం చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో హైదరాబాద్‌లో ప్రతిరోజూ తాగునీటిని ఇస్తామని, నగరంలో మరిన్ని ఫ్లై ఓవర్లు నిర్మించుకుందామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆడబిడ్డల పెండ్లికి 'కల్యాణలక్ష్మి'ని అందిస్తున్నట్టుగానే, మళ్లీ అధికారంలోకి వచ్చాక ప్రతి మహిళకు సౌభాగ్యలక్ష్మి పేరిట ప్రతినెలా 3 వేలు ఇస్తామని తెలిపారు. పెన్షన్లు పెరుగతాయని, సన్నబియ్యం పంపిణీ చేస్తామని చెప్పారు. రైతులకు జీవితబీమా అందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. తెల్లరేషన్‌కార్డు కుటుంబాలకు 'కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమా'తో 5 లక్షల బీమా కల్పిస్తామని వివరించారు. డిసెంబర్ 3 తర్వాత గ్యాస్ సిలిండర్‌ను 400కే అందిస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 15 లక్షలకు పెంచుతామని పేర్కొన్నారు.

ప్రతిపక్ష గజనీలకు అభివృద్ధి కనిపించడం లేదు

హైదరాబాద్ అభివృద్ధి చూసి రజనీకాంత్‌లాంటి ప్రముఖులే ఆశ్చర్యపోతుంటే ఇక్కడి ప్రతిపక్ష గజనీలు దానిని గ్రహించలేకపోతున్నారని కేటీఆర్ విమర్శించారు. మెరుగైన వసతులు, శాంతియుత వాతావరణం వల్లే పెట్టుబడులు వస్తున్నాయని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వం ఉన్నప్పుడే హైదరాబాద్ బాగుంటుందని, నగరం బాగుంటేనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

సింహం సింగిల్ మాదిరిగా కేసీఆర్

కాంగ్రెస్, బీజేపీ నాయకులకు చేవ, సత్తా లేదని కేటీఆర్ విరుచుకుపడ్డారు. తెలంగాణకు కట్టుబడి పనిచేస్తున్న కేసీఆర్‌ను నిలువరించేందుకు బీజేపీకి చెందిన 15 రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రులు, ఇతర నాయకులు.. కాంగ్రెస్ నుంచి రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే వంటి నాయకులు హైదరాబాద్‌లో దిగుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ మాత్రం సింగిల్‌గానే వస్తున్నారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కే నవీన్‌కుమార్, ఎంపీ రంజిత్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అలకలు, అసంతృప్తులు ఎక్కడైనా ఉంటాయి. అలిగినా, గులిగినా ఓటు మాత్రం బీఆర్ఎస్‌కే గుద్దండి. కాంగ్రెస్ వస్తే హైదరాబాద్ ప్రగతి కుక్కలు చింపిన విస్తరే. పనిచేసే ప్రభుత్వాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

# ఎన్నికలప్పుడే కాంగ్రెసోళ్లు కనిపిస్తరు


**రాహుల్‌గాంధీ కాదు.. ఎలక్షన్ గాంధీ**
**రాహుల్ మొహబ్బత్‌కి దుకాణ్ అంటే..**
**రేటెంతరెడ్డి లంచాల దుకాణం తెరిచారు**
**3 గంటల కరెంట్, రైతుబంధు**
**పైసలతోతాగుతారని అవమానం**
**అర్వింద్ అహంకారానికి హద్దే లేదు**
**సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించండి**
**సౌత్‌ఇండియాలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్**
**రికార్డు సృష్టించబోతున్నారు**
**కోరుట్ల రోడ్ షోలో ఎమ్మెల్సీ కవిత**

జగిత్యాల, నవంబర్ 16 :
కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే వస్తారని, అందుకే అతడిని ఎలక్షన్ గాంధీ అని అంటారని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. కోరుట్లలో ఎన్నికలు వచ్చినప్పుడే నర్సింగరావు అనే కాంగ్రెస్ అభ్యర్థి వస్తాడని, మిగిలిన సమయంలో ఆయన ఏనాడూ కనిపించడని, ఎలక్షన్ గాంధీ పార్టీలో ఉన్న ఎలక్షన్‌రావు నర్సింగరావు అని చురకలంటించారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గ పరిధి బండలింగాపూర్, వెల్లుల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, అయిలాపూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన రోడ్‌షోలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగురాని రాహుల్‌గాంధీ, హిందీరాని రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాహుల్‌గాంధీ ఇటీవల తెలంగాణకు వచ్చిన సమయంలో కాంగ్రెస్ అంటే మొహబ్బత్ దుకాణ్ పార్టీ అన్నారని, మొహబ్బత్ దుకాణ్ అంటే ప్రేమ ఉన్న సంస్థ అని అర్థమని, అయితే హిందీ అర్థంకాక రాహుల్ మాటలను ఇంకోలా అర్థం చేసుకొని రేవంత్‌రెడ్డి టికెట్ల కోసం లంచాల దుకాణాన్ని తెరిచి రేటెంతరెడ్డిగా మారిపోయాడని కవిత ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ గెలుపే తెలంగాణ ప్రజల గెలుపు అని పేర్కొన్నారు. సాధించిన తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని రకాలుగా అభివృద్ధి చేసి, దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, ప్రపంచంముందు తెలంగాణ ప్రజలు సగర్వంగా తలెత్తుకునేలా చేశారని అన్నారు. కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

రైతుల గురించి ఆలోచించిన ఒకే ఒక్క నేత కేసీఆర్

సీఎం కేసీఆర్ కంటే ముందు ఎవరైనా రైతుల గురించి, వారికి కావాల్సిన సాగునీరు, కరెంట్ గురించి ఆలోచించారా? అని కవిత ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ రైతుల గురించి ఆలోచించి వారికి రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్తును అందజేశారని చెప్పారు. 50 ఏండ్ల క్రితం వ్యవసాయం సరిగా లేకపోవడం, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ ప్రాంత మహిళలు వారి కుటుంబాల కోసం బీడీ కార్మికులుగా మారిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులున్నా ఏ రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వడం లేదని, సీఎం కేసీఆర్ మాత్రమే బీడీ కార్మికులకు పెన్షన్ అమలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చేనాటికి సిలిండర్ ధర రూ.400గా ఉండేదని, ఇప్పుడు దాన్ని 1200కు పెంచి నిరుపేదల నడ్డి విరిచారని కవిత మండిపడ్డారు. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అయ్యాక సిలిండర్‌ను రూ.400కే అందజేస్తామని, మిగిలిన రూ.800 రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు.రాష్ట్రంలో రైతులందరికీ సీఎం కేసీఆర్ రైతుబీమా పథకాన్ని వర్తింపజేశారని, భూమిలేని కుటుంబాలకు సైతం ధీమా ఇవ్వాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో బీపీఎల్‌కు దిగువన ఉన్న 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి కుటుంబానికి ధీమా పథకానికి రూపకల్పన చేశారని చెప్పారు. ఈ పథకంపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్.. 'చనిపోయిన వారికి బీమా ఇస్తారా? బతికినవారికి బీమా ఇస్తారా?' అంటూ అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని, పండ్లు ఇకిలిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ వారి తలకాయలు తీయాలని మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని మండిపడ్డారు. ఇవేం మాటలు..? ఇదేనా మర్యాద..? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. మర్యాదస్తులం కనుకనే బీజేపీ, కాంగ్రెస్ వారి అర్థంపర్థంలేని మాటలను భరిస్తున్నామని, అడ్డదిడ్డంగా మాట్లాడటం లేదని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి.. మూడు నెలలు గడువక ముందే హామీలన్నింటినీ ఎగవేసిందని మండిపడ్డారు.

పదేండ్లుగా సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతోపాటు ఇవ్వని వాటిని సైతం అమలు చేస్తున్నారని తెలిపారు. బీజేపీ చేసే వాగ్దానాలకు, వారి వ్యవహారశైలికి అంతుపొంతులేదని విమర్శించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అడ్డదిడ్డంగా, అహంకారపూరితంగా, అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, అధికారం లేని సమయంలోనే ఇలాంటి ప్రవర్తన ఉంటే ఒకవేళ అధికారం వస్తే ఆయన ప్రవర్తన ఎలా ఉంటుందో? ఆయన అహంకారం ఎంత పనిచేస్తుందో ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్‌ను మరోసారి బలపర్చి, దక్షిణభారత దేశంలోనే హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టించేలా దీవించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో వస్తున్న స్పందన చూస్తే సీఎం కేసీఆర్ మూడోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించి దక్షిణ భారతదేశ చరిత్రను తిరగరాస్తారన్న నమ్మకం ఉన్నదని ధీమా వ్యక్తంచేశారు. రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పాల్గొన్నారు.



## తీవ్ర వాయుగుండంగా
# అల్పపీడనం

ఇది క్రమంగా ఆగ్నేయ దిశలో పయనించి నవంబర్ 18న ఉదయం మోంగ్లా-ఖెపుపరా మధ్య తీరం దాటుందని అంచనా వేసింది. వాయుగుండం తీరం దాటే సమయంలో గంటకు 55 నుంచి 65 కి.మీ వేగంతో వీస్తాయని, రెండురోజులపాటు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించింది. వాయుగుం డం ప్రభావంతో బెంగాల్, ఒడిశా, ఏపీ తీర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. మోస్తరు నుంచి సాధారణ వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలకు అవకాశం ఉన్నట్టు హెచ్చరించింది. నాగాలాండ్, మణిపూర్, మిజో రాం, త్రిపుర, దక్షిణ అసోం, మేఘాలయలోనూ శుక్ర, శనివారాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఈశాన్య రుతుపవనాలు, వాయుగుండం ప్రభావంతో తమిళనాడువ్యాప్తంగా బుధవారం పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి.

## ఫిబ్రవరిలో ఇండోనేషియాలో
# ప్రపంచ చేనేత సదస్సు

**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షరం న్యూస్):**
ఇండోనేషియాలోని బాలిలో ప్రపంచ చేనేత దినోత్సవ సన్నాహక సదస్సును వచ్చే ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్టు అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షుడు యర్రమాద వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ వరల్డ్ హ్యాండ్లూమ్ డే సాధనలో భాగంగా ఈ సదస్సును నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.సదస్సు అనంతరం అక్కడి టెంగనాన్, సుకరార, సాడే, ప్రైలు, వాటుబ్లపి తదితర చేనేత గ్రామాల పర్యటన ఉంటుందని తెలిపారు. ఇండోనేషియా సుప్రసిద్ధ చేనేత కళాకారులతో ఇష్టాగోష్ఠి, ఇకత్ కళ పుట్టు పూర్వోత్తరాలపై ప్రజెంటేషన్ ఉంటాయని పేర్కొన్నారు. ఇండోనేషియాలో నివసించే చేనేత బంధుమిత్రుల సమాచారం, వివరాలను 73825 57788 నంబర్‌కు వాట్సప్ చేయాలని కోరారు.

# ఈసీ అనుమతిస్తే వారంలోపే రుణమాఫీ

లేకుండా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. 'ప్రతిపక్షాలకు ఎజెండా లేకనే బూతులు మాట్లాడుతున్నయి. బూతులు కావాల్నా.. భవిష్యత్తును అందించే నాయకుడు కావాల్నా? ప్రజలు ఆలోచించుకోవాలి. సీఎం కేసీఆర్ వచ్చాక రూ.2 వేల ఆసరా పింఛన్ వస్తున్నది.
పేదింటి ఆడపిల్ల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి వస్తున్నది' అని పేర్కొన్నారు. గురువారం మంత్రి హరీశ్‌రావు నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని, మాట్లాడారు. ఎండాకాలంలో మంజీరలో, హల్దీలో నీళ్లు లేవని మదన్‌రెడ్డి చెప్పగానే.. మల్లన్నసాగర్ నుంచి నీళ్లు వదిలామని, అన్ని మండలాల్లో నీటి మట్టం పెరిగిందని చెప్పారు. నేడు ఒక్క గుంట ఎండకుండా పంట పండేటట్టు చేసింది సీఎం కేసీఆరే అని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రైతుబంధు రూ.16 వేలకు పెరుగుతుందని వెల్లడించారు. పింఛన్ రూ.5 వేలు అవుతుందని, గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు 3 గంటలే కరెంట్ చాలని, రైతుబంధు దుబారా అని, ధరణిని తీసేస్తామని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ధరణి వద్దన్నోళ్లను బంగాళాఖాతంలో కలుపాలని పిలుపునిచ్చారు.
నర్సాపూర్ గడ్డ.. గులాబీ జెండా అడ్డ..
నర్సాపూర్ అంటే గులాబీ జెండా అడ్డా అని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. 2001 నుంచి తెలంగాణకోసం నడుం బిగించిన గడ్డ ఇదని తెలిపారు. ఉద్యమస్ఫూర్తితో ఈ ఎన్నికల్లో సునీత లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలిపునిచ్చారు. తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రాణాలకు తెగించి పోరాడితేనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని పేర్కొన్నారు. ముందే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి ఉంటే వందల మంది పిల్లల ప్రాణాలు కాపాడగలిగే వాళ్లమని చెప్పారు. అందుకే రేవంత్‌రెడ్డి సోనియాను ఇటలీ బొమ్మ, బలిదేవత అన్నారని గుర్తుచేశారు. కుర్చీ కోసం ఇప్పుడు రేవంత్ మాట మార్చాడని దుయ్యబట్టారు. ఈసారి కూడా కేసీఆర్‌ను దీవించి, హ్యాట్రిక్ సీఎంగా చేద్దామని పిలుపునిచ్చారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ తాండ్ర నరసింహారావు

**టెంపుల్ ఏరియా రాజవీధి లో, ఇంచార్జ్ తాండ్ర నరసింహారావు ఆధ్వర్యంలో ప్రచారం**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 16 /అక్షరం న్యూస్ :**

బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నా యకులు కోటగిరి ప్రబోధ్ మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్న సందర్భంలో, ఖచ్చితంగా డాక్టర్ తెల్లం వెంకట్రావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు,ఇంచార్జ్ తాండ్ర నరసింహారావు మాట్లాడుతూ గత పాలకుల కాలంలో మారుమూల కాలనీలకు మంచినీరు అందే అటువంటి పరిస్థితి లేదు,గతంలో మంచి నీటి కుళాయి వేయించుకోవాలంటేఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే పరిస్థితి ఉండేది,అయినా వస్తుందా రాదా అనేటువంటి పరిస్థితి ,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎటువంటి రుసుము లేకుండా ప్రతి ఇంటికి మంచినీరు తాగే సౌకర్యాన్ని కల్పించిన కేసీఆర్ కి ధన్యవాదాలు అధికార పార్టీ ఎమ్మెల్యే ఉంటే ఇంకెంత అభివృద్ధి జరిగేదో అనేది మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది ,దయచేసి భద్రాచల అభివృద్ధి దృశ్య అధికార పార్టీ ఎమ్మెల్యేని గెలిపించేటువంటి పరిస్థితి భద్రాచలం ప్రజానీకం తీసుకోవాలని కోరుతున్నాము,అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కంటి వెలుగు, ఆసరా పెన్షన్స్, కళ్యాణ లక్ష్మి ,అలాగే ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు దళిత బంధు బీసీ బందు లాంటి మహోన్నతమైన బడుగు బలహీనులకు ఆర్థిక పరిపుష్టిత కల్పించే విధానంలో కేసీఆర్ ప్రభుత్వం ముందుకు తీసుకెళుతున్నటువంటి తరుణంలో, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధికార పార్టీ ఎమ్మెల్యేగాతెల్లం వెంకటరావు ని గెలిపించి,భద్రాచల ప్రాంత అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నాం, ప్రచారం నిర్వహించిన వారిలో సంధ్య రవి సబితా దేవి బి ,ఆర్, ఎస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## తోడు దొంగలు కాంగ్రెస్, టిఆర్ఎస్ లు

**అవినీతి రహిత పాలన సిపిఎంతోనే సాధ్యం..సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి..**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతివాటం చూపిస్తూ కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. అవినీతి రహిత పరిపాలన సిపిఎం తోనే సాధ్యమని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణం అశోక్ నగర్ కొత్త కాలనీలో సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారుల వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యే కమిషన్లు తీసుకున్నారని టిఆర్ఎస్ వాళ్లు విమర్శించడం, బీసీ బందు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల వద్ద టిఆర్ఎస్ వాళ్లు కమిషన్ తీసుకున్నారని కాంగ్రెస్ వాళ్లు విమర్శించటం చూస్తుంటే ఇద్దరు దొంగలేనని భద్రాచలం పట్టణ ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ గెలిచిన టిఆర్ఎస్ గెలిచిన ప్రజలను పీక్కు తింటారని స్పష్టమవుతుందని అన్నారు. కాంగ్రెసును, టిఆర్ఎస్ లను ఓడించి నీతి నిజాయితీ గల సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్,పట్టణ కార్యదర్శులకు సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్, భద్రాచలం సొసైటీ డైరెక్టర్ చాట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ కుమార్, ఝాన్సీ, సుశీల, జానకమ్మ, హైమావతి, రాజేంద్ర సాంబ ప్రియా జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

## పొదెం వీరన్న కు మిత్రపక్షాల అభయ"హస్తం

**గెలుపే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు వెళుతున్న కూటమినేతలు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ తెలుగుదేశం సిపిఐ మిత్రపక్షల కూటమి గెలుపే లక్ష్యంగా భద్రాచలం నియోజకవర్గం లో ఐక్యంగా ముందుకు వెళ్తున్నారు. అధికార బీఆర్ పార్టీకి ఎన్నికల్లో ఎలాగైనా బుద్ధి చెప్పాలని లక్ష్యంతో సిపిఐ తెలుగుదేశం పార్టీలు పొదెం వీరయ్యకు అభయహస్తం ఇస్తున్నారు.సిపిఐ నేతలైన రావులపల్లి రవి, కల్లూరు వెంకటేశ్వర్లు తోపాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులైన ఎస్ కే అజీమ్, కొడాలి శ్రీనివాస్ సన్ కంభంపాటి సురేష్ కుమార్ అభినేని శ్రీనివాసరావు లు పట్టణంలో ఆ పార్టీల ఓట్లను చీలకుండా తగు జాగ్రత్తలు పడుతూ వార్డు వార్డులలో తిరుగుతూ తెలుగుదేశం సీపీఐ ఓట్లు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ కి బదిలీ అయ్యేలాగా కృషి చేస్తున్నారు. మరోపక్క మిత్రపక్ష పార్టీలను కలుపుకొని పోవడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అత్యంత చొరవ చూపుతూ కూటమిలో ఎటువంటి మనసపర్ధాలు రాకుండా నాయకుల నుండి కార్యకర్తల వరకు సమన్వయంతో ముందుకెళ్తున్నారు. భద్రాచలం ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న బాలసాని లక్ష్మీనారాయణ తోపాటు పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు సరైన నరేష్ భోగాల శ్రీనివాస్ రెడ్డి ఎస్సీ సెల్ నాయకులు చింతల్ రవికుమార్ నేతృత్వంలో మిత్రపక్షాలను కలుపుకొని ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీలకుండా తగు జాగ్రత్తలు పడుతూ పొదెం వీరయ్య గెలుపుకి బాటలు వేస్తున్నారు. ప్రజల్లో కూడా ఈ కూటమి నేతల పట్ల విశ్వాసం విశ్వాసం ఉండటంతో పాటు అధికార బీఆర్ఎస్ పార్టీపై తీవ్రమైన వ్యతిరేకత ఉండటంతో రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీ కూటమికి అంతకంతకు మద్దతు పెరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తది అన్న సంకేతాలు బలంగా వినిపించడంతో భద్రాచలంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిస్తే భద్రాచలం అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ప్రధానంగా విశ్వసిస్తున్నారని స్పష్టమవుతుంది.

## మానకొండూర్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే



**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 16 (అక్షరం న్యూస్)**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ను అధిక మెజార్టీతో గెలవబోతున్నారని తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ పాలన చూసి ప్రజలు విసిగిపోయారని హామీలు ఇవ్వడం మర్చిపోవడం టిఆర్ఎస్ కు అలవాటైందని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపియాలని ప్రజలు డిసైడ్ అయ్యారని ఈ గెలుపును ఆపడం ఎవరి తరం కాదని మానకొండూరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

# బిఆర్ఎస్, బి జె పి నాయకులు...హామీలు ఇస్తారు... మోసం చేస్తారు...

- భవిష్యత్తు బాగుండాలి అంటే కాంగ్రెస్ రావాలి
- వ్యాపారుల వల్లే ఆర్థిక వనరులు పెరుగుతాయి
- ప్రశాంతంగా ఉన్న హుజూరాబాద్ లో గన్ కల్చర్
- ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగం పెంచి... యువతను మత్తుకు బానిస చేస్తుంది...
- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
- - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్






**కరీంనగర్ /హుజురాబాద్ /నవంబర్ 16 (అక్షరం న్యూస్)**

బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు హామీలు ఇచ్చుడు మోసం చేసుడు తప్పితే అభివృద్ధి చేసేది లేదని కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం కమలాపూర్ మండలంలోని మదన్నపేట, గునిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, నేరెళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులకు హామీల అమలు చేస్తామని అన్నారు.బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కర్ణాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సరైన వసతులు లేవని, తనను గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో డిజిటల్ లైబ్రరీలతోపాటు స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. వేయికోట్ల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెబుతున్నా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎవరు ఆపారని అన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యానందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ప్రజలు ఈటెల రాజేందర్ ను గెలిపిస్తూ వస్తున్నారని, ఈ నియోజకవర్గ ప్రజలను కాదని గజ్వేల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్ కు వెళ్లి గజ్వేల్ ముద్దుబిడ్డనని, హుజురాబాద్ కు వచ్చి హుజురాబాద్ బిడ్డనని చెప్తున్నాడని అన్నారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్లు గడుస్తున్న హుజురాబాద్ కు చేయలేదని, కనీసం తన సొంత మండలమైన కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేని పరిస్థితిలో ఈటెల రాజేందర్ ఉన్నారని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని బిజెపికి ఓటు వేస్తే బిఆర్ఎస్ కు వేసినట్టేనని, బిఆర్ఎస్ కు వేస్తే బిజెపికి వేసినట్లేనని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ లో రౌడీయిజం, అరాచకాలు, గన్ కల్చర్ పెరిగిపోయిందని అన్నారు. వ్యాపారులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వ్యాపారులకు స్వేచ్ఛ ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వ్యాపారాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశ్రమలను తీసుకువచ్చి ఇక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. వ్యాపారులెవరు అధైర్య పడవద్దని హుజురాబాద్ నియోజకవర్గం లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. వ్యాపారులకు అండగా ఉంటూ వారి అభివృద్ధి తోపాటు హుజూరాబాద్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు చరణ్ పటేల్. సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్. దేశిని ఐలయ్య. తవటం రవీందర్. వంశీధర్ రావు. బిక్షపతి. శివ చరణ్ . శ్రీనివాస్ .హనుమాన్ ప్రసాద్ పలు గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేవూరి గెలుపుకై ఇంటింటి ప్రచారం ...ప్రజల పక్షం పరకాల హస్తం...

**బుర్ర దేవేందర్ గౌడ్.**



**హన్మకొండ / పరకాల/ నవంబర్ 16, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం నర్సక్కపల్లి లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపుకై నర్సక్కపల్లి ఆరు గ్యారెంటీ పథకలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాల నుండి మాటలతో మాయలు చేస్తున్న బిఆర్ఎస్ మోసకారి మాటలను నమ్మొద్దని, ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సంవత్సరాలు ప్రజాస్వామ్య పాలన చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఒక సౌమ్యుడని ప్రజలను కన్నబిడ్డలా చూసుకునే వ్యక్తి అని ఆయనను ఆదరించి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ కమిటీ అధ్యక్షులు జుంకజువ్వ కుమారస్వామి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుర్రాల సాంబ రెడ్డి తలగంపరాజు తిప్పర్తి తిరుపతి రెడ్డి బుర్ర సురేందర్ గౌడ్ ముంజ విజేందర్ గౌడ్ మహిళా కమిటీ బుర్ర రమాదేవి తాళ్లపల్లి వసంత కొడపాక ముత్యాలు బుర్ర రజిత సుమలత తాళ్లపల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీల చరిత్రను చూసి ఓటు వేయండి

**నిస్వార్థ ప్రజా సేవకుడు పుల్లయ్యను అసెంబ్లీకి పంపించండి**

**సుభాష్ నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన మాజీ ఎంపీ మీడియం బాబురావు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**

ఎన్నికలలో ఓటు వేసేటప్పుడు రాజకీయ పార్టీల చరిత్రను చూసి ఓటు వేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు.భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో సిపిఐఎం అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కరోనా కష్టకాలంలో భద్రాచలంలో ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి సుమారు 300 మంది కరోనా రోగులను వైద్యాన్ని అందించిన చరిత్ర సిపిఐఎం ఉందని అదే కరోనా సమయంలో ప్రజల గురించి ఏమాత్రం పట్టించుకోని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికలలో బుద్ధి చెప్పాలని కోరారు. వరదల సమయంలో బాధితుల పక్షాన పోరాడిన సిపిఐఎం పార్టీని ఆదరించి భద్రాచలం వరద ముంపుకు కారణం అయిన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య గాని టిఆర్ఎస్ పార్టీ ఎంపీ మాలోత్ కవిత కానీ ఏమాత్రం అభివృద్ధి చేయటం లేదని విమర్శించారు. గతంలో సిపిఐఎం ప్రజాప్రతినిధుల నిజాయితీ చరిత్రను నేటితరం యువకులు తెలుసుకొని డబ్బు మందు పంచి గెలవాలని చూస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు యువత బుద్ధి చెప్పాలని కోరారు. భద్రాచలం నియోజవర్గంలో సిపిఐఎం పార్టీకి రోజురోజుకీ ఆదరణ అంతకంతకు పెరుగుతుందని పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలు సిపిఎంకే తమ ఓటు వేస్తామని మద్దతు తెలుపుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మర్లపాటి రేణుక పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి నాదెండ్ల లీలావతి జోన్ కన్వీనర్ బెల్లంకొండ కుసుమ సీనియర్ నాయకులు బిబిజి తిలక్ శాఖా కార్యదర్శులు వేణు సక్కుబాయి కాకా రమణా తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్ నేడో ,రేపో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నట్లు సమాచారం**



**కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 16(అక్షరం న్యూస్)**


చిగురుమామిడి మండల జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ మరియు మండల పార్టీ ఆవిర్భావ అధ్యక్షులు గునుకుల రాజేశ్వర్ రెడ్డిలు బి అర్ ఎస్ పార్టీకి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రెస్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ... పార్టీ ఆవిర్భం నుండి పని చేస్తూ రెండు సార్లు మండల కేంద్ర సర్పంచ్ గా, సింగిల్ విండో డైరెక్టర్ గా, ప్రస్తుతం జెడ్పీటీసీ గా ఆదరించి ఆశీర్వదించిన మండల ప్రజలకు పాదాభివందనం తెలిపారు. 15 సంవత్సరాలు మండల పార్టీ అధ్యక్షునిగా తనకు సహకరించిన కార్యకర్తలకు ధన్య వాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి 22 సంవత్సరాల కాలం ఉద్యమం కోసం, పార్టీ నిర్మాణానికి కృషి చేసిన తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో నిస్వార్థమైన, నిఖార్సుగా పనిచేసిన ఉద్యమ కారులకు కనీస గుర్తింపు, గౌరవం దక్కడం లేదు. ఉద్యమ ద్రోహులకు, పారచ్యూట్ లీదర్లకు, భజన పరులకు, చెంచగిరి చేసేవాళ్లకు ప్రాధాన్యం ఉందన్నారు. బి అర్ ఎస్ లో కార్లు, ఖద్దరు, కరెన్సీ ఉన్నవాళ్లే రాజ్యమేలుతున్నారని, దళిత బహుజన నాయకులకు స్థానం లేదన్నారు. ఉద్యోగాలు లేని నిరుద్యోగ యువత, మహిళా పావలా వడ్డీ రుణాలు లేక నిర్వీర్యం అవుతుందన్నారు. రైతు బంధు, రుణమాఫీ పథకాలు లోపభయిష్టమైనవన్నారు. మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూం నిర్మాణం కాలేదని, బిసి బంధు చేతివాటం అని, దళిత బంధు ఊసే లేదన్నారు. అభివృద్ధి విషయంలో పక్క నియోజక వర్గాలు సత్వర అభివృద్ధి సాదించాయని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికాక పోవడానికి, సమగ్ర అభివృద్ధి సాధించక పోవడానికి స్థానిక నాయకుని అసమర్థత కారణమన్నారు. ఈ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ తెలంగాణ పోరాటంలో భాగస్వామ్యులైన సబ్బండ కులాలు, సకల జనులు మరో సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణకు నడుం బిగించాలన్నారు. తాను త్వరలో ఏ పార్టీలోకి వెళ్తున్న విషయాన్ని వెల్లడించలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు సమాచారం.

## పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌడ బిడ్డ మల్లేష్ గౌడ్ ను గెలిపిస్తాం....

**ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జాక్ ...**

**హన్మకొండ / పరకాల/ నవంబర్ 16, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థిగా పరకాల స్థానిక అభ్యర్థి ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్ ను గెలిపించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జాక్ కోరారు. గురువారం పరకాల పట్టణంలోని సాయి గార్డెన్లో సమావేశం గౌడ జాక్ నాయకులు జనగం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి మల్లేశం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరకాల నియోజకవర్గంలో స్థానికేతరులైన టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులపై పరకాల స్థానికుడినైన ఒక బహుజన బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న వారసుడిగా బిఎస్పి పార్టీ తరపున పోటీ చేస్తున్నానని అన్నారు. బీఎస్పీ పార్టీ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనకు బీఎస్పీ పార్టీ నుండి టికెట్ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరకాలలో బీఎస్పీ పార్టీ గెలుపు ఖాయం అయిందని, ఒక బహుజన బిడ్డకు సంపన్న వర్గాలకు మధ్య జరుగుతున్న పోరులో పరకాల స్థానికుడైన బహుజన బిడ్డను ప్రతి ఒక్కరు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ జాక్ నాయకులు మార్క రవి గౌడ్, పులి మోహన్ గౌడ్, రంజిత్ గౌడ్, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు శనగరపు రాజు, నాయకులు వెల్తుర్ల శ్రీనివాస్, వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిండు మనసుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి

-ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చాను
- కాంగ్రెస్ తోనే రాష్ట్రంలో మార్పు
-జమ్మికుంట కొత్తపల్లిలో గజమాల, పూలవర్షంతో స్వాగతం
-వ్యాపారాల అభివృద్ధితో పాటు పరిశ్రమలను తీసుకువస్తాం
-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్

**కరీంనగర్/ హుజూరాబాద్/నవంబర్ 16 ( అక్షరం న్యూస్)**

ప్రజా సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చానని, హుజూరాబాద్ ప్రాంత బిడ్డగా, సింగాపురం వొడితల రాజేశ్వర్రావు మనువడిగా మా తాత ఆశయాలతో ప్రజలకు సేవ చేయాలని, హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధితో తీర్చిదిద్దాలని మీ ముందుకు వచ్చానని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం సాయంత్రం జమ్మికుంట, మండలం ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి, మడిపల్లి, అంకుషాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి వొడితల ప్రణవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లిలో నాయకులు, కార్యకర్తలు గజమాల, పూల వర్షంతో వొడితల ప్రణవ్కు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతించారు. ఎన్నికల ప్రచారాలలో వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... రెండు సార్లు బీఆర్ఎస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోయామని, ఈ సారి ప్రజలు మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరని, కేసిఆర్ ప్రకటించే సంక్షేమ పథకాల మోజులో పడితే మన కష్టాలు మనమే తెచ్చుకున్నట్లవుతుందన్నారు. పదేళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను ఎందుకు తగ్గించలేదని, నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలె దని, యువతకు ఉద్యోగ అవకాశాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న పక్క రాష్ట్రాల్లో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో మ వాళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టోను కాపీ కొట్టి మేము 500లకే గ్యాస్ ఇస్తామంటే 400ల కే ఇస్తామని, మేము 4వేల పెన్షన్ ఇస్తామంటే 5వేల పెన్షన్ ఇస్తామని, మేము మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల మహిళలకు ఎ2500 ఇస్తామంటే సౌభాగ్య లక్ష్మి కింద 3వేలు ఇస్తామని చెప్తున్న బీఆర్ఎస్ నాయకులు ఇంత కాలం ఏం చేశారో ప్రజలు ఆలోచించాలన్నారు. పెన్షన్లను సమయానికి అందించని బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే కొత్త పెన్షన్లను ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరిగిపోయిందని, ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు మద్యం దుకాణాలను విచ్చలవిడిగా నిర్వహిస్తూ యువతను మద్యానికి బానిసలు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు మండలానికో స్టడీ సెంటర్ లు, డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్కు బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. ఉప ఎన్నికల్లో గెలిచి రెండేళ్ళు గడుస్తున్న కనీసం తన సొంత మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారో ఈటల రాజేందర్ చెప్పాలన్నారు. బీజేపీ. బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని అన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్లో రౌడీయిజం. ఆరాచకాలు, గన్ కల్చర్లు పెరిగిపోతున్నాయని, వ్యాపారులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. వ్యాపారులకు స్వేచ్ఛ ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, వ్యాపారాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశ్రమలను తీసుకువచ్చి ఇక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రణవ్ అన్నారు. వ్యాపారులెవరు అధైర్యపడొద్దని హుజురాబాద్ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని ధీమానువ్యక్తం చేశారు. వ్యాపారులకు అండగా ఉంటామని, వ్యాపార రంగ అభివృద్ధితో పాటు ఎహుజూరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఆడపిల్లల పెళ్ళిలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తామన్నారు. ఈ ఎన్నికలలో నిండు మనసుతో ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని వొడితల ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, అరకాల వీరేశలింగం, తుమ్మేటి సమ్మి రెడ్డి, జమ్మికుంట కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక. శివకుమార్, సుంకరి రమేష్, కె వెంకన్న, సారంగపాణి, సదానందం, సలీం. శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి. ఎన్ఎస్ యుఐ నాయకులు సజ్జు, ఇమ్రాన్, కార్యకర్తలు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలి : తోకల శ్రీనివాస్‌రెడ్డి





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**
రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో ఎవరూ లేరని రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని రాయన్నగూడ, నానాజీపూర్, పిల్లోనిగూడ, అచ్చంపేట, అలికోల్ తాండ, కాచారంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ నాయకుల తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి వివరిస్తూ ఈసారి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో రాష్ట్రము బీజేపీ పార్టీ భారీ మెజార్టీ తో గెలవడం, బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాజేంద్ర నగర్ నియోజక వర్గం అభివృద్ది కావాలంటే బీజేపీ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండలంలో ప్రచారం నిర్వహించిన కస్తూరి నరేందర్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**
రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. గురువారం ఆయన శంషాబాద్ మండలం కెబి దొడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవలంభించబోయే ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రజలు బీఆర్ ఎస్, బీజేపీలను నమ్మడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

## వట్టినాగులపల్లిలో రోడ్‌షోలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్

- విప్రో బాధితులకు న్యాయం చేసి తీరుతా ప్రకాష్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నానని బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు సమాన అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రోడ్డు షో నిర్వహించారు. గౌలీదొడ్డి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం వట్టినాగులపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గత మూడు పర్యాయాలుగా ప్రజలు తనను ఆదరించారని, వారి నమ్మకాన్ని ఒమ్ము కానివ్వకుండా పని చేసినట్లు వివరించారు. ఈ ఎన్నికల్లోనూ తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం ప్రకాష్ గౌడ్ ను విప్రో బాధితులు నిలదీశారు. కాంగ్రెస్ హాయంలో భూములు లాగేసుకున్నారని. వాళ్లను నిలదీయాలన్నారు. చాలా సార్లు సమస్య పరిష్కారానికి కృషి చేశానని, కాంగ్రెస్ వాళ్లు చేసిన పాపానికి స్థానికులు బలయ్యారన్నారు. విప్రో బాధితులకు తానే న్యాయం చేస్తానన్నారు. 40 మంది బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఖచ్చితంగా ఇప్పిస్తానన్నారు. విప్రో బాధితులకు తగిన న్యాయం చేయకపోతే నన్ను వట్టినాగులపల్లికి రానివ్వకండన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటి చైర్మన్ రేఖ యాదగిరి, వట్టినాగుల పల్లి మాజీ ఎం పి టి సి.నాగేష్ యాదవ్, నర్సింహా, విష్ణు, బకాన్ని సాయి, వేణుగోపాల్, దార వెంకటేష్, శ్రీకాంత్, రాజు , విక్రమ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అండగా బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బీ ఆర్ఎస్ అభ్యర్థి: జాజాల సురేందర్





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 16/అ క్షరంన్యూస్:**
బిఆర్ ఎస్ ప్రభుత్వం రైతుల కు అండగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని అన్ని విధా లుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నా రని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ అన్నారు గురువారం ని యోజకవర్గంలోని తాడ్వాయి మండలం కృ ష్ణాజివాడి బ్రహ్మాజీ వాడి గ్రామాలలో ఇం టింటి ప్రచారాన్ని నిర్వహించారు గ్రామాల లో ప్రచారానికి వచ్చిన ఆయనకు ఆయా గ్రామాలకు చెందిన ఆడపడుచులు బోనా లతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ ఆ ర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం జరిగిందని అ న్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతు న్న బీ ఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వే సి భారీ మెజారిటీతో తననుగెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రా మస్థులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు భేష్

-రైతు బీమా మాదిరిగానే, గీతా కార్మికుల కోసం ఐదు లక్షల గీతన్న బీమా
-మాజీ రాజ్యసభ సభ్యుడు వోడితల కెప్టెన్ లక్ష్మీకాంతరావు



**కరీంనగర్ /చిగురుమామిడి/నవంబర్ 16 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బేష్ గా ఉన్నాయని,సీఎం కేసీఆర్ గౌడన్నలకు కోసం అనేక సంక్షేమ పథకాలు అందించారని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు అన్నారు. గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఆకుల మొగిలి గౌడ్ అధ్యక్షతన గౌడ సంఘం మండల ఆత్మీయ ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్ హాజరై మాట్లాడారు. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు గీత కార్మిక సొసైటీలను పట్టించుకోలేదని వారికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పెడచెవిన పెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గీత కార్మికుల సొసైటీలను బలోపేతం చేశాడని పేర్కొన్నారు. ఓటుతో ప్రజలు గెలవాలి కానీ పార్టీలు గెలవకూడదని తెలిపారు. గౌడల అభివృద్ధికి దోహదపడ్డ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గౌడన్నల సంక్షేమం కోసం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాటాన్ని గుర్తించిన సి ఎం కేసీఆర్ అయన జయంతి వర్ధంతి లను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈత, తాటి చెట్లపై పన్ను ఎత్తివేసిందని, నీరా పాలసీని తీసుకువచ్చిందని, ప్రమాద బీమా రెండు లక్షల నుండి ఐదు లక్షల కు పెంచిందని, గాయపడిన వారికీ ఇచ్చే ఎక్స్ గ్రేషియా కూడా పెంచిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో గౌడన్నలకు చేసిందేమి లేదని, దీన్ని గౌడన్నలు గుర్తించాలని, కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం గౌడన్నలను ఉపయోగించుకోవడం శోచనీయమని, ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను గెలిపించి మూడవసారి అసెంబ్లీకి పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవీందర్ గౌడ్, హనుమకొండ జిల్లా కేడీసీసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుర్ర శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చెప్యాల శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, తోడేటి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి చంద్రయ్య గౌడ్, ఆకుల శ్రీనివాస్, వివిధ గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో బిజెపి జెండా ఎగురవేస్తాం

బిజెపి అభ్యర్థి: వడ్డేపల్లి సుభాష్ రెడ్డి




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 16/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డిలో బిజెపి జెండా ఎగురవేస్తామని ఎల్లారెడ్డి నియోజకవర్గ బి జెపి అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డిఅన్నారు గురువారం లింగంపేట మండల కేంద్రానికి చెందిన ఐలాపూర్ రాంపల్లి పోతాయిపల్లి కోమటిపల్లి కన్నాపూర్ పోల్కం పేట్ సురా యిపల్లి సురాయిపల్లి తండా అన్నారెడ్డిప ల్లి మెంగారం తదితర గ్రామాలలో ఆయన తన ప్రచారాన్ని కొనసాగించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ని యోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా నని తనకు ఒకసారి ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఎల్లారెడ్డిలో బిజెపి జెండా ఎ గరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ అభివృద్ధి కేవలం డబు ల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమని అన్నా రు దేశవ్యాప్తంగా అమలవుతున్న కేంద్ర ప్ర భుత్వ పథకాలను ఆయనప్రజలకు వివ రించారు గత 20 సంవత్సరాలుగా నియో జక వర్గంలో ప్రజలకు అండగా ఉండి ఎన్నో రకాల సేవలు అందిస్తున్నానని ప్రజాసమ స్యలపై పోరాటం చేస్తూ నిత్యం ప్రజల మ ధ్యలోనే ఉంటున్నానని తెలిపారు తనకు ఒకసారి అవకాశం కల్పించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు కార్యక ర్తలు గ్రామస్తులు భారీ సంఖ్యలో ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 16/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని వివిధ గ్రామాలలో గురువారం కాంగ్రె స్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ ఆధ్వ ర్యంలో మాచాపూర్ మల్లయ్యపల్లి గ్రామా లలో గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వ హించారు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను వివరిస్తూ ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మ దన్మోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వ చ్చిన వెంటనే గ్యారంటీ పథకాలు అమల వుతాయని వివరిస్తూ గ్యారంటీ కార్డులను అందచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పా ర్టీ నాయకులు కురుమ సాయిబాబా సంజీ వరెడ్డి శ్రీనివాసరెడ్డి నారాగౌడ్ ఈశ్వర్ గౌడ్ అందోల్ నర్సింలు సోమన్న తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పా ల్గొన్నారు

## నెమలి నగర్ లో గడప గడపకు బీఆర్ ఎస్ పార్టీ ప్రచారం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ గెలుపు ఖాయమని మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మణికొండ పరిధిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా 11 వ వార్డు నెమలి నగర్ లో గడప గడపకు తిరిగి కారు గుర్తుకు ఓటు వేయమనీ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీకి ప్రజల నుంచి స్వచ్ఛందంగా మద్దతు లభిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి చూసి ఓటు వేయాలన్నారు. అనంతరం పలువురు స్థానికులు బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోని చేరిన వారిని రామకృష్ణారెడ్డి పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీరాములు, గండిపేట్ మైనార్టీ అధ్యక్షులు బషీర్, రాజేంద్రనగర్ బీఆర్ఎస్వి ఇంచార్జ్ శ్రావణ్, తెలంగాణ ట్రేడ్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి శ్రీ, నీలేష్ దూబే, శివగంగా, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నియోజకవర్గం లో మార్పు జరగాలి ప్రభుత్వ భూములు కాపాడాలి

**10 సంవత్సరాల నుండి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వక ఎలక్షన్ అయిపోయిన తర్వాత ఇస్తా అంటే నమ్మకండి.**

**తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి అమర్ నాథ్**

**కరీంనగర్ జిల్లా బ్యూరో,16 నవంబర్ (అక్షరం న్యూస్):**

కరీంనగర్ నియోజకవర్గం లో నగునూరు గ్రామ రెవెన్యూ శివారులో, కొత్తపెల్లి గ్రామ రెవెన్యూ శివారులు, రేకుర్తి గ్రామ రెవెన్యూ శివారులో ,చింతకుంట గ్రామ రెవెన్యూ శివారులో, బొమ్మకల్ గ్రామ రెవెన్యూ శివారులో, మరియు తీగల గుంటపల్లి గ్రామ రెవెన్యూ శివారులో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నవి. ఈ కరీంనగర్ నియోజకవర్గం లోని అధికారంలో ఉన్నటు వంటి ప్రజా ప్రతినిధులు అట్టి భూములను నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు, మరియు ఇంటి స్థలాలు ,ఇల్లు లేనటువంటి బిసి, మైనార్టీలకు ఇట్టి స్థలాలు కేటాయించకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం ఇవ్వకుండా అడ్డుకున్న విషయం మీకు అందరికీ తెలిసిందే దాదాపు కరీంనగర్ రూరల్ మండలం టౌను రెవెన్యూ పరిధిలో నిరుపేదలైనటు వంటి వారు 10 వేల మంది దాదాపు 40 వేల ఓ ట్లు గలవారు. అప్లికేషన్ చేసుకొని ఉన్నారు. అయినప్పటికీ వీరికి ఇంటి స్థలాలు కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గాని ప్రభుత్వం ఇవ్వకుండా ఈ వందల ఎకరాల భూమిని ప్రజాప్రతినిధులు, రౌడీషీటర్లు, బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై కబ్జాలు చేసి ఉన్నారు. నా దగ్గర ఆధారాలతో సహా ఉన్నాయి ఇట్టి భూమిని వారి నుండి ప్రభుత్వం రికవరీ చేయాలని సీసీఎల్ఏ హైదరాబాద్ కి మరియు మానవ హక్కుల కమిషన్ ఎస్సీ, ఎస్టీ కమిషన్కు ఫిర్యాదులు చేయగా అట్టి ఫిర్యాదులను ఇక్కడ ఉన్నటు వంటి ప్రజా ప్రతినిధులు వారి పలుకుబడితో ప్రభుత్వం ఆ ఫిర్యాదు లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులపై ఒత్తిడి చేసి ఆ ఫిర్యాదులను కాలయాపన చేపించడం జరిగింది. ఈ నియోజకవర్గంలో పది వేలుమంది అప్లికేషన్ దారులంతా దాదాపు 40 వేల ఓట్లు మన ఆధీనంలో ఉన్న ఈ ఓట్ల ద్వారా గెలుపు, ఓటమి మన చేతులలో ఉంటది ఈ కరీంనగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు గెలువకుండా చూసి వారిని ఓడించుట కొరకు వారికి వ్యతిరేకంగా ఈ నలభై వేల ఓట్లు వేసి కరీంనగర్ నియోజకవర్గం మార్పు చేయించినట్లయితే మనం పెట్టుకున్నటువంటి ఇంటి స్థలాల దరఖాస్తులకు గానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గాని ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రికవరీ చేయడం గానీ సులువు అవుతుంది. ఎస్సీ , ఎస్టి, మరియు మైనార్టీ కులాలను నుండి బలవంతంగా గుంజు కున్న భూములు రికవరీ చేయించడం జరుగుతుంది. కాబట్టి బాధితులు మీరందరూ ఎవరు ఎక్కడ ఏ బూతుల ఓటు వేసిన గాని "కరీంనగర్ నియోజకవర్గాన్ని మార్పు" చేసే దిశలో ఆలోచించి దాదాపు 40 వేల ఓట్లు వేసినట్లయితే గెలుపు ఓటమి లు మన చేతిలో ఉంటది, మన ఇచ్చిన దరఖాస్తులకు న్యాయం జరుగుతుందని, ఈ సందర్భంగా పదివేల మంది అప్లికేషన్ దార్లకు దాదాపు 40,000 వేలుఓట్లకు తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి అమర్ నాథ్ తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది మనం కరీంనగర్ టౌన్ రెవెన్యూ మండలం, కరీంనగర్ రూరల్ మండలం ,ఆర్డీవో



కార్యాలయం మరియు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వందలసార్లు తిరిగి ధర్నాలు, నిరసనలు, మరియు పత్రికల ముఖంగా మన బాధ తెలియజేసిన విషయం మీకు అందరికీ తెలిసిందే కాబట్టి మార్పు జరగాలి పదివేల మంది అప్లికేషన్ దార్లకు దాదాపు 40000 ఓట్లకు న్యాయం జరిగే విధంగా నేను బాధ్యత తీసుకొని ప్రభుత్వ భూమి రికవరీ చేపించి మీకు ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించుటకు ముందుండి పోరాడుతానని ఈ సందర్భంగా కొత్తపల్లి అమర్ నాథ్ అను నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. 10 సంవత్సరాల నుండి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వక ఎలక్షన్ అయిపోయిన తర్వాత ఇస్తా అంటే నమ్మకండి, ఓట్ల కోసం అది పక్కా మోసం, కట్టి ఉన్న 700 ఇండ్లకు, 20,000 కుటుంబాలకు ఓట్ల తర్వాత ఇస్తా అని 10 ఏళ్లలో ఇవ్వని వారు వాగ్దానాలు చేస్తారు, ఇలా వాగ్దానాలు చేసి గెలిచి ఇవ్వలేదు అది చూశారు, మళ్లీ మళ్లీ మోసపోకూడదు మార్పుకు ఓటెయ్యండి, ఈ ఎన్నికలకు ముందు మనమందరం ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని కూడా ఈ విషయాలు అన్ని మీతో చర్చించి నేను బాధ్యత తీసుకుంటాను అని కొత్తపల్లి అమర్నాథ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తన ప్రెస్ నోట్ లో పేర్కొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి వైఫల్యం.

**బేడీలు వేసి రైతులను అరిగోసపెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం**

**ప్రాజెక్టు పూర్తి చేయడానికి చొరవ చూపని స్థానిక ఎమ్మెల్యే**

**ముమ్మాటికీ స్థానిక ఎమ్మెల్యే సతీష్ అసమర్థుడే.**

**హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్.**

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 16 (అక్షరం న్యూస్):**



గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి వైఫల్యం చెందాడని, ముమ్మాటికీ స్థానిక ఎమ్మెల్యే సతీష్ అసమర్థుడే అని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రచార కార్యక్రమం లో భాగంగా పొన్నం ప్రభాకర్ గురువారం భీమదేవరపల్లి మండలంలోని రంగయ్యపల్లి, వంగర, రత్నగిరి, గాంధీనగర్, మాణిక్యపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పొన్నం ప్రభాకర్ కు గ్రామస్తులు మంగళ హారతులతో ఘనస్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. యువత కేరింతలతో, మహిళల కోలాటాల తో పొన్నం ప్రభాకర్ ప్రచారం ఉవ్వెత్తున సాగింది. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ 2014 లో అధికారం లోకి రాగానే కుర్చీ వేసుకొని కూర్చొని ప్రాజెక్టు పూర్తి చేస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ను పూర్తి చేయటం లో విఫలం అయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి కి సన్నిహితంగా ఉండే స్థానిక ఎమ్మెల్యే సతీష్ అసమర్థత వల్ల ప్రాజెక్టు పూర్తి చేయలేక పోయారని అన్నారు. మెట్ట ప్రాంతమైన ఈ ప్రాంతానికి సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో తమ భూములను త్యాగం చేసిన రైతులకు చివరికి సంకెళ్లు పడ్డాయని అన్నారు. రైతులను అరిగొసపుచ్చుకున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని గౌరవెల్లి ప్రజలను పొన్నం కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాంతం లో పాద యాత్ర చేసినపుడు ఇక్కడి ప్రజల గుండె లబ్ డబ్... లబ్ డబ్... కు బదులుగా వరద నీటి కాలువ అని కొట్టుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఫౌండేషన్ వేసి 70 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకున్నప్పటికి, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టు పూర్తి చేయకపోవటం బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ కెపాసిటీ పెంచి, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయకుండా, పోలీసులతో దౌర్జన్యంగా దాడులు చేపించి బలవంతంగా భూములు లాక్కొని, స్థానిక ఎమ్మెల్యే రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించారని అన్నారు. తాను ఎమ్మెల్యే గెలిచి, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రాజెక్టు నుండి కాలువల ద్వారా నీటిని అందించి, ఈ ప్రాంతాన్ని సశ్య శ్యామలం చేస్తామని అన్నారు. భీమదేవరపల్లి మండలానికి సతీష్ కుమార్ చేసింది ఏమీ లేదని విమర్శించారు. దళిత బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, బీసీ బంధు తదితర పథకాల్లో మండలానికి మొండిచేయి చూపించాడని స్పష్టం చేశారు.

# అందరి చూపు...హస్తం వైపు

**- మానకొండూరులో దూసుకెళ్తున్న హస్తం ప్రచారం**

**- ప్రచారంలో హస్తం హవా**

**- కవ్వంపల్లి కి స్వాగతం పలికిన గొల్లపల్లి మహిళలు...**

**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 16 (అక్షరం న్యూస్)**



మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలోని గొల్లపల్లి మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి డప్పు చప్పుళ్లతో, కోలాటలతో మహిళలు, గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రన్ని పదహేన్లు పరిపాలించి, నిరుపేదలకు ఒక డబుల్ బెడ్ రూమ్ అయిన ఇచ్చిండా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు, కొత్త పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల ఓసే లేదు, రైతు ల రుణామాఫి లేదు, ఇలా చెప్పు కుంటు పోతే ఒక్క హామీ నైనా నెరవేర్చని తెలంగాణ ప్రభుత్వన్ని తరిమికొట్ట లని గొల్లపల్లి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రసమయి కి ప్రజలు బుద్ది చెప్పే సమయం వచ్చిందని, రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ జరగాలన్నా, ఉద్యోగాల భర్తీ జరగాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలి అని మహిళలకు ప్రతీ నెలా రూ.2500 రావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ రావాలి అని రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం అలాగే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు.. రైతు కూలీలకు రూ.12వేలు, చేయూత పథకం ద్వారా నెలకు రూ.4000 పెన్షన్ అందిస్తాం అని పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. అనంతరం కవ్వంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన గొల్లపల్లి యువకులు, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణ రెడ్డి, కాంగ్రెస్ పార్టి జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పింగిలి కిష్టారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హస్తం సైన్యం... గెలిపే ధ్యేయం :

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రచారం ఊపందుకుంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశం ర్యాలీ సభలలో బిజీగా నిమగ్నం కాగా కాంగ్రెస్ సైన్యం మాత్రం హస్తం సైన్యం కోరం ధ్యేయంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏ ఊరికి వెళ్ళిన ప్రజలు బ్రహ్మరథం పడుతుండగా గెలుపు దీమా వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల గ్యారంటీ గురించి ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించగా ఆయా వర్గాల నుంచి స్వచ్ఛందంగా స్పందన లభిస్తుందన్నారు.

# రాజేంద్రనగర్ నియోజవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్...
# బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ వదిలిన బాణమా...?

**-రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు లోపాయికారి ఒప్పందం.**

**- ఉద్దేశ్యపూర్వకంగా హిందూ అభ్యర్థిని బరిలో దింపిన ఎంఐఎం**

**- డమ్మీ అభ్యర్థికి టికెట్ ఇచ్చిన కాంగ్రెస్...?**

**- బీఆర్ ఎస్కు ఓటు వేస్తే మరో పాతబస్తీలో రాజేంద్రనగర్**

**- బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 16/ అక్షరం న్యూస్ :**

బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే నేరుగా ఎంఐఎంకే ఓటు వేసినట్లని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. హిందువులు ఎవరు బీఆర్ ఎస్ ఓటు వేయొద్దని, ఆ పార్టీ ఎంఐఎం తో కలిసి పరోక్షంగా పని చేస్తుందని మండిపడ్డారు. గురువారం మైలార్ దేవు పల్లిలోని తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే పాతబస్తీలో హిందువుల పరిస్థితి ఎలా ఉందో నియోజకవర్గంలోనూ అదే విధంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఐఎం ఉద్దేశపూర్వకంగా హిందువుల ఓట్లు కొల్లగొట్టేందుకు హిందూ అభ్యర్థిని నిలబెట్టిందని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో నిర్వహించే డిలిమిటేషన్ లో భాగంగా శాస్త్రీపురం నియోజకవర్గ కేంద్రముగా మైలార్దేవ్పల్లి, అత్తాపూర్ రాజేంద్రనగర్ డివిజన్లో కలుపుతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా హిందూ సోదరులు మేల్కొని బీఆర్ ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిజెపికి ఓటు వేస్తే హిందువులకు మేలు జరుగుతుందన్నారు. మైనార్టీల పాలన నుంచి తప్పించుకోవచ్చని వివరించారు.

డమ్మీ అభ్యర్థిని బరిలో దింపిన కాంగ్రెస్...ప్రస్తుతం బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు లోపాయికారి ఒప్పందంతో పని చేస్తున్నారని తోకల శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మొన్నటివరకు రాజేంద్రనగర్ లో బలమైన అభ్యర్థిని పోటీలో దింపుతామని చెప్పిన ఎంఐఎం ఉద్దేశపూర్వకంగా హిందూ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని బరిలోకి దించిందన్నారు. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ సైతం డమ్మీ అభ్యర్థిని బరిలో దింపారని వ్యాఖ్యానించారు. దీంతో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని బలపరచాలనే ఉద్దేశ్యంతో ఎంఐఎం, కాంగ్రెస్‌లు ఇలా చేశాయని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి డమ్మీ అని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి గట్టిగా పోటీ చేయడం లేదని, ఆయన తన పార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నేతలను బిఆర్ ఎస్ లోకి పంపిస్తున్నారని మండిపడ్డారు. కస్తూరి నరేందర్ ఎమ్మెల్యేను విమర్శించడం లేదన్నారు. 2026 లో జరిగే డీ లిమిటేషన్ లో అసదుద్దీన్ ఓవైసీ, సీఎం కేసీఆర్ కలిపి శాస్త్రీపురం నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించుకోవాలని వివరించారు. హిందువులంతా అప్రమత్తం ఉండాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీశైలం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విజయరమణారావుకు గజమాలతో గణ స్వాగతం పలికిన ప్రజలు

**పెద్దపల్లి పట్టణంలోని 2వ 3వ 5వ 8వ 9వ 21వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 16 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయరమణారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా విజయరమణారావుకు మహిళలు మంగళ హారతులతో ఆయా వార్డుల ప్రజలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు విజయరమణరావు అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక మరియు తన ఇంటికే మున్సిపల్ చైర్మన్ పదవి దక్కకా పెద్దపల్లి పట్టణానికి ఏం వచ్చింది అంటే అస్తవ్యస్తమైన రోడ్లు మురికి కాలువలు ట్రేడ్ లైసెన్స్ ల పేరిట దోపిడీలు వచ్చాయని ఇలా చెప్పుకుంటూ పోతే నూటొక్క సమస్యలు ఉన్నాయని మొత్తానికి పెద్దపల్లి పట్టణ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ జరగాలన్నా ఉద్యోగాల భర్తీ జరగాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలి అని మహిళలకు ప్రతీ నెలా రూ.2500 రావాలంటే రూ.500 లకే గ్యాస్ సిలిండర్ రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం మరియు రైతులకు కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అన్నారు రైతు కూలీలకు రూ.12వేలు చేయూత పథకం ద్వారా నెలకు రూ.4000 పెన్షన్ అందిస్తాం అని పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు ఈనెల 30 న జరిగే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్ నూగిల్ల మల్లయ్య యాట దివ్య రెడ్డి సందవెని సునీత రాజేందర్ గోపగాని భాగ్య భూతగడ్డ సంపత్ ఉప్పు రాజు ఎరుకల కల్పన రమేష్ తూముల సుభాష్ మురుసు సాంబి రెడ్డి బండారి సునీల్ మోటం రవీందర్ ఈర్ల స్వరూప ఎండీ సర్వర్ కొమ్ము సుధాకర్ గుజ్జుల కుమార్ బండ లింగా రావు గన్నమనేని తిరుపతి రావు బొడ్డుపల్లి జగదీష్ శ్రీనివాస్ గంట రమేష్ బండారి శ్రీశైలం గురవా రెడ్డి ఎండీ నదీమ్ సామ రవీందర్ పిడుగు శ్రీనివాస్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు వార్డు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు 56 వ బూతులో ప్రచారం

**కరీంనగర్ జిల్లా బ్యూరో,16 నవంబర్ (అక్షరం న్యూస్):**



గురువారం కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు 56 వ బూతులో చింతల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది.. అలాగే ఆరో వార్డులోని స్థానిక కౌన్సిలర్ గుణాల విజయ రమేష్ తో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి రేపు జరగబోయే కేసీఆర్ సార్ ఆశీర్వాద సభకు హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూ కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో గంగుల కమలాకర్ కు, కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణంలో భూతి ఇన్చార్జిలు మరియు 100 ఓట్ల ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొని ఓట్లు అభ్యర్థించడం జరుగుతుంది. నూతనం గా ఓటు నమోదు చేసుకున్న యువతీ యువకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఉత్సాహంతో ఉన్నారని మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపన్యాస పోటీలు



**రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్,16 (అక్షరం న్యూస్):**

తేదీ 16.11.2023 గురువారం జడ్.పి. హెచ్.ఎస్ గీతనగర్ సిరిసిల్లలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో "జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం" సందర్భంగా "మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర" అనే అంశంపై జిల్లా స్థాయి లో ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికతీయటానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ సిహెచ్.పద్మజ, జిల్లా సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి కొమ్మెర రాజ్ కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు

**ముత్తారం ఉప సర్పంచ్ అనుచరులతో చేరిక**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొన్నం**

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 16(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ముత్తారం ఉప సర్పంచ్ ఊరడి యుగంధర్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సీనియర్ నాయకులు ఊసకోయిల ప్రకాష్, ఊరడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ నియంతృత్వ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారని అన్నారు రానున్న 18 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పేదలు, మహిళలు, విద్యార్థులు నిరుద్యోగులకు తప్పక మేలు జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో దేవరాజ్ శంకర్, దండేపల్లి కమలాకర్, నద్దునూరి జయకృష్ణ, రేణికుంట్ల ప్రభుదాస్, హింగే తిరుపతి, నద్దునూరి ప్రశాంత్, నర్రెంగల కుమారస్వామి తదితరులు ఉన్నారు.



## బడే నాగజ్యోతి కి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 16(అక్షరం న్యూస్)**
గంగారం మండల కేంద్రంలో కోమట్లగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కొసం బిఆర్ఎస్ మేనిఫెస్టో లోని పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగ్గెల సుగుణ లక్ష్మయ్య ఉమ్మడి మండలాల సహకారసంఘం డైరెక్టర్ దుర్గం సమ్మయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ చేన్నూరి వెంకటేశ్వర్లు మండలయుత్ కార్యదర్శి దుర్గం సాంబయ్య కృష్ణ సాంబయ్య రాములు నారాయణ జాడి సాంబయ్య జనగాం శ్రీ నివాస్ (పవీన్ సాగర్ చిరంజీవి పాయిరి శంకర్ ముఖ్య కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 23వ మండల పూజ మహొత్సవ మహా అన్నదానాలు ప్రారంభం



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/నవంబర్ 16 అక్షరం న్యూస్/**
నర్సంపేట పట్ట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ్ శంకర్ గుప్త ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహొత్సవ మహా అన్నదానాలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా తండ్రి వ్యవస్థాపక చైర్మన్ సేవారత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో అయ్యప్ప దేవాలయంలో ఇలాంటి సేవలు అందించే అదృష్టం అయ్యప్పభక్తులు, స్థల దాతలు మహారాజ పోషకులు రాజ పోషకులు అన్నదాతలు నిత్య పూజ దాతలు, మాలదర స్వాములు ప్రోత్సాహమే నా సేవా దృక్పథం అన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి ప్రతి భక్తులు సహకరించాలని కోరుతు రాష్ట్ర, జిల్లా, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ వారిచ్చే మహా అన్నదానం మొదటి రోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఈశ్వరయ్య మాదారాపు చంద్రశేఖరం గుప్తా, తోట సంపత్ కుమార్, గోనెల రవీందర్ తక్కలపల్లి యుగంధర్ రావు దేవునూరి అంజయ్య ఇరుకు కోటేశ్వరరావు విభూతి శివకుమార్ కోమండ్ల భూపాల్ రావు ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు గర్నేపల్లి శ్రీనివాస్ బెలిదే కిషన్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి జగన్నాథరావు వెంకట నరసింహారావు, శ్రీరాముల శంకరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా పాలకుర్తి శ్రీనివాస్ చకిలం కృష్ణమూర్తి, వంగెటి గోవర్ధన్, బండారిపల్లి చెంచారావు,చింతల నిరంజన్, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆలయ గుమస్తా దేశి రము మాలధర స్వాములు 300 పైచిలుకు భక్తులు 200 అన్నదానంలో పాల్గొన్నారు

## జోరుగా కొనసాగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు ప్రచారం


### -వడ్డేపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరి




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్16/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోజోరుగా కొనసాగుతున్న వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో అల్లంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు ప్రచారం వడ్డేపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరి. అనంతరం గురువారం వడ్డేపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరి అధ్వర్యంలో వడ్డేపల్లి మున్సిపాలిటీలో 4వ వార్డ్ లో ఇంటింటి ప్రచారం కోసం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరి ప్రజలతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి బలపరిచిన ఆలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,ఆ సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని,రైతుబంధు,రైతు భీమా,కళ్యాణలక్ష్మి,ఆసరా పెన్షన్లు,ఒంటరి మహిళలకు, గీత,చేనేత కార్మికులకు పెన్షన్లు,పల్లే ప్రగతి,పట్టణ ప్రగతి,హరితహారం,దళిత బంధు,బీసీ బందు లాంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ తెలంగాణ అని,ఏకైక సీఎం కేసీఆర్ అని తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడునీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి ఏరియాలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల ప్రచారం చేస్తున్న నాయకులు

**జ్యోతి నగర్ నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎమ్మెల్యే అభ్యర్థి కోరుగంటి చంద్రన్న గెలుపు కొరకై 4వ డివిజన్ లో ఇంటింటి కి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి కారు గుర్తు కు ఓటు వేసి అభ్యర్థి చంద్రన్న గెలిపించమని నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ అధ్యక్షుడు రాంపెల్లి శ్రీనివాస్ తో పాటు సీనియర్ నాయకులు గొడుగు శ్రీనివాస్, కంకటి రవి గౌడ్, పల్లికొండ రాజలింగం, మరియు కార్యకర్తలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు



## వివాహ వేడుకలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్16/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోవివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి.అయిజ మండల కేంద్రంలో మున్సిపాలిటీ కేంద్రంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎస్ విఐ బ్యాంక్ హనుమంతు కుమారుడు అయినా అనిల్ వెడ్స్ సాహితి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు లక్ష్మన్న,మధు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో కి రాకుండా ఇప్పుడే ప్రజల్లోకి వెళ్ళవద్దని నన్ను తప్పుదారి పట్టించారు.

### -తిరుమల్ రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి
### -కాంగ్రెస్ కార్యర్తలతో సమావేశం అయిన గౌతమ్ రెడ్డి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్16/అక్షరం న్యూస్:-**
మండల పార్థిలోరాజకీయ లబ్ది కోసమే మా నాన్న తిరుమల్ రెడ్డి పేరు వాడుకున్నారు రాజకీయంగా లబ్ది పొందడానికే మా నాన్న మాజీ జెడ్పిటిసి, ఉత్తనూరు తిరుమల్ రెడ్డి పేరు వాడుకుంటున్నారని ఆయనగౌతమ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఉత్తనూరు తిరుమల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన తిరుమల్ రెడ్డి అభిమానులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మా నాన్న తిరుమల్ రెడ్డి జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఇద్దరు బిఆర్ఎస్ ఎంఎల్ఎలను ఒంటిచేత్తో గెలిపించాడు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 10 మంది కౌన్సిలర్లను బిఆర్ఎస్ ఎదురు నిలిచి గెలిపించారన్నారు. కానీ వారు నాన్న చనిపోయిన తర్వాత మా కుంటుంబానికి అండగా నిలబడలేదని మండిపడ్డారు. పైగా నన్ను రాజకీయాల్లో కి రాకుండా ఇప్పుడే ప్రజల్లోకి వెళ్ళవద్దని నన్ను తప్పుదారి పట్టించి, నన్ను కోపిద్ది అని తప్పుడు ఆరోపనలు చేశారని. అన్నారు నాన్న తెచ్చిన నిధుల ద్వారనే అయిజ పట్టణం పల్లెలు అభివృద్ధి చెందాయని తెలిపారు. దమ్ముంటే మా గురువు తిరుమల్ రెడ్డి అని చెప్పుకునే నాయకులు నాన్న ఫోటో లేకుండా, పేరు చెప్పకుండా ప్రజల్లోకి వెళ్ళాలను సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు మోసం చేశారు. కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థి, సంపత్కుమార్, మాజీ మంత్రి సంపత్కుమార్ సలహాతో ఏఐసిసి ప్రసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. నాన్న ఆశయాలతో ప్రజల వెంటే ఉంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. సంపత్ కుమార్ దమ్మున్న నాయకుడు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిస్కరిస్తారని, అన్నారు. ఈ కార్యక్రమంలో వందు మంది తిరుమల్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి కారుకు ఓటేయమని ప్రచారం

### -కెసిఆర్ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారు.
### -అయిజ పటణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు





**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్16/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఇంటింటికి కారు కు ఓటేయమని ప్రచారం.కెసిఆర్ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారు.అయిజ పట్టణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు. అయిజ పట్టణంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచన మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా కౌన్సిలర్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు తరపున కారు గుర్తుకు ఓటేయమని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని మహిళలను యువకులను ముసలివారిని కోరుతూ కారు గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,సింగిలి విండో చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మ అయిజ మండల ప్రెసిడెంట్ ఆర్ రమేష్ బాబు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్16/అక్షరం న్యూస్:-
మండల పరిధిలో
గురువారం నా ట్రస్మ అయిజ మండల ప్రెసిడెంట్ ఆర్.రమేష్ బాబు అని పేపర్ ప్రకటన లో పేర్కొన్నారు అనంతరం ట్రస్మ అయిజ మండల ప్రెసిడెంట్ ఆర్.రమేష్ బాబు మాట్లాడుతూ అధ్యక్షతన ఈరోజు కు ట్రస్మ సంఘం రెండు సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు. అనేక కార్యక్రమాల ద్వారా అందరి ఐక్యత ద్వారా సంఘం యొక్క ఖ్యాతి ఉన్నత శిఖరాలకు చేరిందని మీ అందరి సహకారాల వల్లనే ఈ స్థాయికి చేరిందని నమ్ముతూ రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయికి సంఘం ఎదగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినఅలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్ కిషోర్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్16/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోవివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్ కిషోర్. అయిజ మండలం యాపాదీన్నే గ్రామానికి చెందిన భాస్కర్ కుమారుడు అయిన అజిత్ కుమార్ వెడ్స్ మౌనిక ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యకర్తలు లో ఆనంద్ వెంకట్రాముడు,బిసన్న, రవి, మద్దిలేటి,హుస్సేన్,శంకరన్న, భాస్కర్,సురేష్ మరియు కిషోర్ అన్న యువసైన్యం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రజలందరూ గెలిచినట్లే

### -ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.






**మల్లాపూర్ నవంబర్ 16 (అక్షరం న్యూస్)**
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లోకి పోనివ్వవద్దని, తెలంగాణను తెర్లు చేసుకోవద్దని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రజల బతుకులు బాగుంటాయని చెప్పారు. బీఆర్ఎస్ ను గెలిపిస్తే ప్రజలు గెలుస్తారని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను గెలిస్తే కేవలం ఆ పార్టీలు మాత్రమే గెలుస్తాయని, కాబట్టి కారు గుర్తుకు ఓటేసి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు గెలవాలని తేల్చి చెప్పారు.గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో నుండి మల్లాపూర్ మండలం కు చెందిన 3000 మంది కార్యకర్తలు భారీగా ర్యాలీగా ఎదుర్కొని మల్లాపూర్ నంది చౌరస్తా దగ్గర నుండి ఎన్నికల ప్రచారంలో పాల్గొనీ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రసంగిస్తూ..గ్రామాల్లో చెరువులు నీళ్లతో కళకళలాడుతున్నాయని తెలిపారు. "చెరువు ఎండిపోయినప్పుడు చెరువును విడిచిపెట్టి కప్పలు వెళ్లిపోతాయి. కానీ చేపలు మాత్రం చెరువు నిండినా ఎండినా అక్కడే ఉంటాయి.బీఆర్ఎస్ పార్టీ వాళ్లు చేపల్లాంటి వాళ్లు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు కప్పల వంటి వాళ్లు" అని వ్యాఖ్యానించారు.తెలంగాణ కోసం బీజేపీ ఎప్పుడూ మాట్లాడలేదని, సీఎం కేసీఆర్ దీక్ష చేసేంత వరకు ఒక్కరు మాట్లాడలేదని విమర్శించారు. వాళ్ల మెడలు వంచి తెలంగాణ తెచ్చుకున్నామని స్పష్టం చేశారు. చెరువులు ఎండిన నాడు ప్రజలతో బీఆర్ఎస్ ఉందని, ఇప్పుడు చెరువులు నిండిననాడు కూడా ప్రజలతోనే బీఆర్ఎస్ ఉందని వివరించారు. కష్టంలో ఉన్నప్పుడు మనతో ఉంటేనే మనవాడు అవుతారని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దని, బీడీ కార్మికుల పెన్షన్లకు కటాఫ్ డేట్ తీసేస్తామని సీఎం కేసీఆర్ అన్నారని, కాబట్టి ఎన్నికల తర్వాత బీడీ కార్మికులందరికీ పెన్షన్లు వస్తాయని చెప్పారు. అన్ని వర్గాల వారికి సీఎం కేసీఆర్ మద్దతిస్తున్నారని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపరీతంగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచితే దాన్ని తగ్గించడానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, రూ. 400 కే సిలిండర్ ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నారన్నారు.బీఆర్ఎస్ గెలిస్తే తెలంగాణ భవిష్యత్తు బాగుంటుందని, తెచ్చుకున్న తెలంగాణను తెర్లు చేసుకోవద్దని, తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆశీర్వాదంతో దక్షిణ భారత దేశంలో తొలిసారి హ్యాట్రిక్ సీఎం అయ్యి కేసీఆర్ రికార్డు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సంజయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్, కదుర్గపూర్ నరసయ్య, యుద్ధం శరత్ గౌడ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, కొమ్ముల జీవన్, కృతాం జీవన్, బండి లింగస్వామి గౌడ్, పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో 20 మంది సీఎం అభ్యర్థులే



**ఖమ్మం, నవంబర్ 16 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్‌లో ఇరవై మంది సీఎం అభ్యర్థులున్నారంటూ ఆ పార్టీ నేతలే చెప్పుకుంటుండటం సిగ్గుచేటని హోంమంత్రి మహమూద్ అలీ విమర్శించారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని దుయ్యబట్టారు. అలాంటి పార్టీతో అభివృద్ధి సాధ్యమా? అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కూడా అసలైన కాంగ్రెస్ వ్యక్తి కాదని, తొలుత ఆర్ఎస్ఎస్ కార్యకర్త అని విమర్శించారు. పూర్తి ఆర్ఎస్ఎస్ భావజాలమున్న రేవంత్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ సీఎం అభ్యర్థి కేసీఆరేనని స్పష్టం చేశారు. ప్రతి విషయానికీ ఒంటికాలిపై లేస్తున్న కాంగ్రెస్ నాయకులు మొదట వారిని వారు సమీక్షించుకోవాలని హితవుపలికారు. గురువారం ఖమ్మంలో పర్యటించిన ఆయన.. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు కలిగిన ప్రయోజనం ఏమీ లేదని దుయ్యబట్టారు.

## పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు ధర్మన్న - వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్...

- అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందింది -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి




హన్మకొండ / పరకాల/ నవంబర్ 16, అక్షరం న్యూస్.

పరకాల నియోజక వర్గంలోని పరకాల మండలం లోని పైడిపల్లి, నాగారం, వేల్లంపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్.వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు గతంలో ఎవరు లేరని, అభివృద్ధి చేసిన నాయకుడు ఒక్క ధర్మారెడ్డి అని ,ధర్మారెడ్డి అన్ని కులాల వారిని సమన్యాయం చేస్తూ నియోజకవర్గంను ముందుకు తీసుకువెళ్తున్నారని, గుండా ఇజం లేని రాష్ట్రంగా ఉండాలంటే, ప్రశాంత వాతావరణం ఉండలాంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉండాలని అన్నారు. కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లా మొత్తంలోనే ఎక్కువ నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంను అభివృద్ధి చేసిన ఘనత చల్ల ధర్మన్నది అని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రైతు లోకం మంచిగా ఉండాలని వ్యవసాయ స్థిరీకరణ కేసీఆర్ చేసారని, రైతుకు భూమి, నీళ్లు, ఉండాలనుకొని, స్వపరిపాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించారని అన్నారు. రైతుకు అండగా పెట్టుబడి సాయం చేస్తున్నామని, ప్రపంచంలో ఎవ్వరు ఇవ్వని విధంగా రైతు బంధు ఇస్తున్నామని దానిని త్వరలోనే రూ.16 వేలకు పెంచుతున్నామని అన్నారు.రైతు బీమా కింద రైతులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తామని, రైతు బంధు బంద్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులే బాహాటంగానే చెప్పుతున్నారని ,అలాంటి వారి నమ్మి తెలంగాణ రాష్ట్రంను వారి చేతిలో పెట్టితే తెలంగాణ రాష్ట్ర అన్నదాతలు మళ్ళీ ఆగమాగం అవుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మకూడదని అన్నారు. విద్య, వైద్యం సహా అనేక రంగాల్లో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించందని,పరకాల నియోజకవర్గంలోనే 2 బి.సి.గురుకులాలు, ఒక మైనార్టీ , ఒక సోషల్ వేల్ఫేర్ వచ్చాయని, మొత్తం రాష్ట్రంలోనే 1022 గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజించేందుకు కుట్రలు చేస్తుందని, దేశంలో బీజేపీ ప్రభుత్వం 150 మెడికల్ కాలేజీలు పెట్టిందని, కానీ 100 లేఖలు రాసిన తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదని తెలిపారు. మోటర్లకు మీటర్లు పెట్టనందుకు ఏటా రూ.5 వేల కోట్ల చొప్పున రూ.25 వేల కోట్ల నిధులకు కోత పెట్టిందని ఆరోపించారు. అలాంటి బీజేపీకి ఓటేందుకెయ్యాలని నిలదీయాలని అన్నారు. పరకాల ప్రజలందరూ మళ్ళీ ఆశీర్వదిస్తే మేము ఎమ్మెల్యేగా మీకు సేవలు చేసుకొని పరకాలను మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బిజెపిలో భారీగా చేరికలు

- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్



హన్మకొండ / పరకాల/ నవంబర్ 16, అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గం లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలో నిరంతర చేరికలపర్వం కొనసాగుతూనే ఉంది. గురువారం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో నడికూడ మండలం నార్లాపూర్, పులిగిల్ల గ్రామాల, దామెర మండలం కోగిలవాయి, పరకాల మండలం వెల్లంపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు 200 మంది బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బిజెపి పార్టీని ఆదరిస్తూ బిజెపి పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ ఒక్క కార్యకర్త ఇతర పార్టీ వందమంది కార్యకర్తలతో సమానమని, ప్రతి ఒక్కరు బిజెపి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతి లాల్, పరకాల పట్టణ ప్రచార కమిటీ ఇన్చార్జి దుబాసి వెంకటస్వామి, పరకాల పట్టణ అధ్యక్షుడుమార్త బిక్షపతి,నడికూడ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి,భూత్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి,పిట్టల రమేష్,చిలువేరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన వెన్కేపల్లి విద్యార్థిని జోడు అంజలి...



కరీంనగర్/సైదాపూర్, నవంబర్16(అక్షరం న్యూస్):జిల్లా స్థాయి ప్రతిభా పోటీలలో మండల కేంద్రంలోని వెన్కేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని జోడు అంజలి ప్రతిభ చాటింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మానవ జీవితంపై ప్రకృతి ప్రభావం అనే అంశంపై సాంఘిక శాస్త్ర ఫోరం అధ్వర్యంలో బుధవారం మండల స్థాయి నిర్వహించిన ఉపన్యాస పోటీలలో మండల ప్రథమ స్తాయిలో ప్రతిభ చాటగా గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు.కాగా జిల్లా స్థాయిలో రెండవ స్థాయిలో ప్రతిభ చాటింది.కాగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రము,బహుమతి,నగదు పారితోషికం,మెమొంటో అందజేశారు.విద్యార్థిని అంజలితో పాటు పాఠశాల సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు నర్మేట రఘురాములును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



## పరకాల బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి....

- పరకాల పట్టణంలో ప్రచారం చేసిన డాక్టర్ కాళి ప్రసాద్...

హన్మకొండ / పరకాల/ నవంబర్ 16, అక్షరం న్యూస్.

పరకాల బిడ్డగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి అని పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు పరకాల పట్టణ ప్రజలను కోరారు. గురువారం పరకాల పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణ వ్యాపారస్తులను కలుస్తూ బిజెపికి ఓటు వేయాలని, పరకాల బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను నన్ను ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి పరకాల పట్టణ అభివృద్ధికి తాను కృషి చేస్తానని, పరకాల లోని వర్తక వ్యాపారాలు అభివృద్ధి చెందేందుకు మీ అందరి కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, ఆర్పి జయంత్ లాల్, మార్త బిక్షపతి, గోగుల రాజిరెడ్డి, పుట్ట రవీందర్, దుబాసి వెంకటస్వామి, పిట్ట వీరస్వామి, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, మార్త రాజభద్రయ్య, సిరంగి సతీష్ కుమార్ ,గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, నాగలి రంజిత్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి ,మారేడు గొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, దుబాసి కృష్ణ ప్రసాద్, మారబోయిన శివకుమార్, ఎరుకల దివాకర్, బీరం రాజిరెడ్డి, పిట్ట కిషోర్, ఆకుల రాంబాబు, చెరుపెల్లి సునీల్, ఒంటేరు వీరేష్, సాంబమూర్తి, మామిళ్ళపల్లి సారంగపాణి, దార్న నారాయణదాసు,బండారికృష్ణ, చిలువేరు చిరంజీవి, మంద రామేశ్వర్, పాల్గొన్నారు.

## బహుజన ఆశీర్వాద సభ ను వియవంతం చేయాలి



**అయిజ మండల బిఎస్పి ఇన్చార్జి ప్రేమ్ కుమార్**

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్ 16/అక్షరం న్యూస్:-మండల పార్ధిలో

నేడే బహుజన ఆశీర్వాద సభ ను విజవంతం చేయాలి.అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు సమీపంలోని గ్రౌండ్ నందు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన ఆశీర్వాద సభ నిర్వహించడం జరుగుతున్నది. ఈ సభకు ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేయుచున్నారు.

ఈ సభను విజయవంతం చేయాలని అయిజ మండల బిఎస్పి ఇన్చార్జి ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ప్రసన్నకుమార్ కూడా విచ్చేయుచున్నారు. కాబట్టి ఆలంపూర్ నియోజకవర్గంలోని బహుజన సోదర సోదరి మనులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

## కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి



జఫర్ గడ్,నవంబర్16,అక్షరంన్యూస్: జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని కూనూరు గ్రామంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశానుసారం ఈనెల 20వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలుపించడం కోసం గడప గడపకు ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న జఫర్ గడ్ మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి,ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..ప్రతి కార్యకర్త కడియం శ్రీహరిని లక్ష మెజారిటీతో గెలుపించడం కోసం అందరూ సమ న్వయంగా,ఎటువంటి విభేదాలు లేకుండా బాధ్యతగా కృషి చేయాలని కోరారు.సర్పంచు ఇల్లందుల కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు సుతారి అశోక్, బూత్ కమిటీల సభ్యులు,అనుమాల రాజయ్య, సోడం సారయ్య,కాటం మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి,బీమరాజు,యాదనాల కోమురెల్లి,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమం...!

- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్....



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు

దాతల సహకారంతో గత 931 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమములో భాగంగా గురువారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న మరియూ భీమేశ్వర ఆలయంవద్ద ఉన్న అన్నార్తులకు చీరల పంపిణీ మరియూ అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.నేటి అన్నదాతలుగా డాక్టర్.జువ్వాడి వెంక టేశ్వరరావు, ప్రతాప సంపత్, నగుబోతు రవీందర్ తదితరులు ఉన్నారు.నేటి అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, చల్లా సత్తయ్య, వీరగొని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బరాబర్ అభివృద్ధి చేశాం ఓట్లు అడిగే హక్కు మాకే ఉంది...

- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్.
- నియోజకవర్గ అభివృద్ధిపై బృహత్తరమైన ప్రణాళికలతో ముందుకు వెళుతున్నా.
- ఏమాత్రం అవగాహన లేని ప్రతిపక్ష నాయకుల మాటలు విని ఆగం కావద్దు.
- బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఇంటి పార్టీ,అద్దె పార్టీలు మనకు వద్దు



కరీంనగర్/సైదాపూర్,నవంబర్16 (అక్షరం న్యూస్):బరాబర్ అభివృద్ధి చేశాం ఓట్లు అడిగే హక్కు మాకే ఉందని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. మండలంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖ కళాకారుడు దరువు ఎల్లన్నలతో కలిసి అమ్మనగుర్తి, గుండ్లపల్లి,బొమ్మకల్, గొడిశాల, నల్లనిరామయ్య పల్లి, గుజ్జులపల్లి,ఎల్లంపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ప్రతి గ్రామంలో సతీష్ కుమార్ కు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు, మంగళహారతులతో, కోలాటాలతో,బతుకమ్మలు, బోనాలతో,డప్పుచప్పులతో మహిళలు,యువకులు,ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి మీ వెంటే మేమంతా అని జై తెలంగాణ, జై కేసీఆర్,జై సతీష్ కుమార్ అని నినాదాలు చేస్తూ సతీష్ కుమార్ వెంట నడుస్తున్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి త్రాగునీరు, సాగునీరు,విద్యా వైద్య మౌలిక సదుపాయాలు కల్పించామని కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు అందించామని,24 గంటలు నాణ్యమైన కరెంటును అందిస్తున్నామని,గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసామని ఎన్నికల అనంతరం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని, మహాసముద్రం గండి,వివిధ చెక్ డ్యాములు నిర్మాణం, చెరువుల మరమ్మత్తులు చేసుకోవడం వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి వ్యవసాయ బోర్లు బావులలో పుష్కలంగా నీళ్లు ఉండి నియోజకవర్గంలో పుష్కలంగా పంటలు పండుతున్నాయని, 2014, 2018 లలో భారీ మెజారిటీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు.అలాగే నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు వేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. నియోజకవర్గాన్ని వేలకోట్లతో అభివృద్ధి చేశాను మున్ముందు బృహత్తరమైన ప్రణాళికలతో విద్యా వైద్య పారిశ్రామిక మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేస్తానని అవగాహన లేని ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మి ఆగం కావద్దని,మీలో ఒకడిని, మీ వాడిని ఆశీర్వదించండని కోరారు ప్రజలు కరతాల ధ్వనులతో సతీష్ కుమార్ కు మద్దతు తెలిపారు.ఇక్కడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సోమారపు రాజయ్య,ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,జడ్పి వైస్ చైర్మన్ పేరాల గోపాల్ రావు,వైస్ ఎంపిపి రావుల శ్రీధర్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, పాక్స్ ఛైర్మన్ లు,కొత్త తిరుపతి రెడ్డి,బిళ్ల వెంకట్ రెడ్డి,సర్పంచుల,ఎంపిటిసి లు,రైతు సమన్వయ నాయకులు,మహిళా నాయకులు,బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత కక్షలు లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

- లా అండ్ ఆర్డర్ ను అందరు తప్పకుండా గౌరవించాలి
- ఓటు హక్కును పౌరులు నిర్భయంగా వినియోగించుకోవాలి
- శాంతికి విగాథం కలిగించే అసాంఘిక శక్తుల సమాచారం పోలీసులకు అందించాలి
- బెల్లంపల్లి ఏసీపీ పి.సదానందం సూచనలు



మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,నవంబరు16, (అక్షరం న్యూస్)/: ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో రాజకీయ పార్టీల నాయకులు ఇతర వ్యక్తులు కానీ వ్యక్తిగత కక్షలకు పోకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని బెల్లంపల్లి ఏసీపీ పి.సదయ్య అన్నారు.ఆ క్రమంలో చూస్తే..రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఉత్తర్వుల మేరకు మంచిర్యాల జిల్లా డిసిపి రామ్ నాథ్ కెకన్ ఆదేశాలు మేరకు గురువారం బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి పి.సదయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ లో గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఆ నేపద్యంలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని ఏసీపీ తెలిపారు.కాగా పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం నుంచి రాజీవ్ చౌక్ వరకు ఆరోజు ఉదయం దాదాపు 70 మంది మందమర్రి సర్కిల్ పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ ఉమెన్ బెటాలియన్ పోర్చుతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ ను అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు,నాయకులతో పాటు ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా గౌరవించి పాటించాలని పేర్కొన్నారు.అంతేకాకుండా అర్హత కలిగిన పౌరులందరూ కూడా ఓటు హక్కును ధైర్యంగా నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో శాంతికి విఘాతం కలిగించే విధంగా అసాంఘిక శక్తులు కానీ ఇంకా వేరే విధంగా ప్రేరేపించే దుష్టశక్తులైన వాళ్ల యొక్క సమాచారంను పోలీసులకు అందించాలని ఆ సమాచారం అందించిన వాళ్ల యొక్క పేర్లను గోప్యంగా ఉంచుతామని అత్యవసర సమయంలో పోలీసులకు లేదా 100కు కాల్ చేసి పోలీసుల సహాయం తీసుకోవాలని ఆయన వివరించారు.ఆ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి పి.సదయ్యతో పాటు మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి,ఆర్ కే పి ఎస్ ఐలు,మందమర్రి సర్కిల్ లోని ఎస్ఐలు,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలవేళ ఎన్టిపిసి లో విస్తృత తనిఖీలు చేసిన ఎన్టిపిసి ఎస్ఐ



జ్యోతి నగర్ నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్నికల నిబంధనలను అనుస రించి గురువారం ఎన్టిపిసిఎస్ఐ జీవన్ వాహన తనిఖీలు నిర్వహిం చారు రామగుండం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి వాహనాన్ని కూడా తనిఖీ చేశారు ఆర్టీసీ బస్సుల్లో ఈ తనిఖీలు నిర్వహించారు ప్రయాణికుల బ్యాగులు చెక్ చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి డబ్బు దొరకలేదు

## తండ్రి విజయం కోసం కూతురు ఆరాటం...

- హెూరాహెూరీ ప్రచారాల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రకాశ్ రెడ్డి కూతురు సునీత ముందంజ



ఆత్మకూరు మండలం పెంచికలపేట, నీరుకుళ్ళ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హెూరాహెూరీ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి కూతురు రేవూరి సునీత పెంచికలపేట, నీరుకుళ్ళ గ్రామాల్లో తన తండ్రి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గతంలో తన తండ్రి పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి నర్సంపేట శాసనసభకు ప్రాతినిధ్యం వహించినప్పుడు ఆ నియోజకవర్గ అభివృద్ధి కోసం తను ఎంతో కష్టపడ్డారని ప్రజలకు వివరిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా కొనసాగుతూ 610 జీవో కన్వీనర్ గా పనిచేసినప్పుడు ఆ జీవో అమలు కోసం పూర్తి స్థాయిలో కృషి చేసినందుకు మన తెలంగాణ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలలో వాటా వచ్చి ఎంతోమంది ఉద్యోగం పొందినట్లు ఆమే తెలిపారు. అదేవిధంగా ఎంతోమంది ఆత్మ బలి దానాలతో ఏర్పడిన తెలంగాణను కొంతమంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకొని అధికార దుర్వినియోగం చేస్తూ కోట్లు సంపాదించారని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆత్మ బలిదానాలకు చలించి పోయిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణను ఇవ్వడానికి తన ప్రభుత్వంలో పార్లమెంట్లో బిల్లు ఆమోదింపజేసి తెలంగాణ 60 ఏళ్ల కలల సాకారం చేసిన ఆ మహాతల్లి కి ఈసారి కాంగ్రెస్ని గెలిపించి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్నా ఆరు గ్యారెంటీ పథకాల యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. మా నాన్న ఈ ఊర్లో పుట్టినందుకు గర్వంగా అనిపించింది. ప్రకాష్ రెడ్డి గెలిపించు కోవడానికి కూతురు గా తన వంతు కృషి చేస్తున్నానని మీరందరూ మీ అమూల్యమైన ఓటును చేయి గుర్తు మీద వేసి మన గ్రామాలను తెలంగాణలో గుర్తింపు తెచ్చుకునే విధంగా మా నాన్నను గెలిపించాలని మీ అందరిని వేడుకుంటు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెంచికలపేట నీరుకుళ్ళ ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఆమెకు స్వాగతం పలుకుతూ ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎగిత లింగయ్య, కార్యదర్శి మందపల్లి ప్రసాద్ ముఖ్య కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల అభివృద్ధి కై బీజేపీని గెలిపించండి

- కొత్తగూడ మండల ఇంచార్జ్ కుంభం కోమల్ రెడ్డి
- కొత్తగూడ మండల బిజెపి అధ్యక్షులు వాసం మునిందర్



మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 16/అక్షరం :- మహ బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ములుగు నియోజక వర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ గెలిపించాల ని కోరుతూ కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగూడ మండల ఇంచార్జ్ కుంభం కోమల్ రెడ్డి మాట్లాడుతు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసు కోచ్చారని, కేంద్ర ప్రభుత్వం పత కాలే మనల్ని గెలిపిస్తాయని అన్నారు,ములుగు నియోజకవ ర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ, మరియు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీత క్క చేసింది ఏమి లేదని అన్నా రు,ఈ సారి బీజేపీ ములుగు అసెంబ్లీ అభ్యర్థి అజ్మీర.ప్రహ్లాద్ ను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధు లతోటి ములుగు నియోజకవ ర్గాన్ని అన్ని విధాలుగా అభివృ ద్ధి చేస్తామని అన్నారు,ఈ కార్య క్రమంలో కొత్తగూడ బీజేపీ మండల అధ్యక్షులు వాసం మునిందర్, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, బీజేపీ మాజీ మండల అధ్య క్షులు జాడి సారయ్య, సంకె పల్లి వెంకట్ రెడ్డి, మండల ప్రధా న కార్యదర్శి యాదగిరి.మురళి, తోటకూరి మధు,బీజేవైఎంజిల్లా కార్యదర్శి వజ్జ రవి,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గుగులోత్ రూప్లా నాయక్, సీని యర్ నాయకుడు బానోత్ హరి లాల్ నాయక్,సీనియర్ నాయ కులు బుర్కా సారయ్య, సారం గపాణి,శక్తి కేంద్ర ఇంచార్జి ఈసం రామస్వామి,పిన్నింటి రవీంద ర్,యాకాంబ్రం,జాడి అశోక్, లక్ష్మణ్ నాయక్, ఈర్థం నర్స య్య,గట్టి నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## పాలేరులో ఎర్రజెండా ఎగరాలి...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 16 / అక్షరం న్యూస్ / ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ సిపిఎం పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిసిస్తూ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ద్వారానే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. తమ్మినేని వీరభద్రం సైకిల్ యాత్ర ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సబ్ ప్లాన్ నిధుల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందినాయి అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ సెక్రెటరీ అనింతినేని వీరయ్య శాఖ సభ్యులు చెరుకూరి మురళి చెరుకూరి వెంకట నరసయ్య హనుమంతు శేషగిరి ఉండేటి చిరంజీవి గండు లక్ష్మీనారాయణ ఉండేటి లక్ష్మి, పిండిగా వెంకటరత్నం జోజప్ప కుమ్మరి శిరీష తదితరులు పాల్గొన్నారు.



## నూజివీడు సీడ్స్, కృషి విజ్ఞాన కేంద్రల వ్యవసాయం క్షేత్ర అధిక సంద్రాత విధానం

వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్ /దుగ్గొండి మండలం అక్షరం న్యూస్ :పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, వరంగల్ ఆధ్వర్యంలో అమలవుతున్న అధిక శాంద్రత పత్తి సాగు పైన ముద్దునూరు గ్రామం, దుగ్గొండి మండలంలో క్షేత్ర స్థాయి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. రాజన్న, సేద్యవిభాగం శాస్త్రవేత్త డా. సిహెచ్. సౌమ్య మరియు నూజివీడు సీడ్స్ ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు హాజరయ్యారు. రైతు సురేందర్ రెడ్డి ప్రత్తి క్షేత్రాన్ని కె.వి.కె శాస్త్రవేత్తలు మరియు రైతులు సందర్శించి ప్రత్తి చేను గమనించారు. తధుపరి కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. రాజన్న మాట్లాడుతూ రైతులు అదిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు, పంట కాలం తగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు, కావున రైతులు ఈ పద్ధతిలో ప్రత్తి సాగు చేయాలని సూచించారు. తర్వాత డా. సిహెచ్. సౌమ్య మాట్లాడుతూ అదిక సాంద్రతలో ప్రత్తి సాగు చేయడం వలన గులాబీ రంగు పురుగు ఉధృతి నుండి పంటను కాపాడుకొవచ్చునీ, దీని నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు. ఈ పద్ధతిలో పంట కాలం తక్కువగా ఉంటుందని కాబట్టి రైతులు ప్రత్తి పంటను తీసి వేసి ఇతర పంటను వేసుకోవడం వలన అధనపు ఆధాయం పొందవచ్చునని, పంట మార్పిడి కూడా అవుతుందని తెలిపారు. తర్వాత డా. రాజన్న గారు మరియు డా. సౌమ్య, రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రీయ సలహాలకు సమాధానాలు అందించారు. రైతులు సురేందర్ రెడ్డి మరియు లింగయ్య మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి బాగుందని, ఎకరానికి 12 క్వింటాలు దిగుబడి వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు విత్తన సంస్థ టెర్రిటరీ మేనేజర్ మురళీగౌడ్ , నాగ రాజు, కె.వి.కె యంగ్ ప్రొఫెషనల్స్ రాజేష్, హర్ష వర్ధన్ రెడ్డి, సురేష్, ఇతర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరింత అభివృద్ధికి బి ఆర్ ఎస్ కు పట్టం కట్టండి

- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి
- దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ అభివృద్ధి
- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 16(అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధిలో దూసుకుపో తుందని దానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమం అని పార్టీ ప్రజలకు ఎన్నో రకాల ప్రజాఉపయోగపతకాలను అందించిందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న లు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పర్వతాపూర్, గౌరారం, దాసుపల్లి, బొప్పల్లి, వట్టిపల్లి, ఆలేరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు ,బలహీన వర్గాల మరియు రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి పసిడి సిరులతో ఆహార ధాన్యాలతో స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దని,అన్నారు. మరింత అభివృద్ధి కోసం మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరించి మరొకసారి ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్ , నియోజకవర్గ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, ఎంపీపీ కొమ్ము మధు, మాజీ జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ డి భాస్కర్ రెడ్డి వివిధ గ్రామాల ఎం పి టి సి లు సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## "మూడోసారి తెలంగాణ కు ముఖ్యమంత్రి కేసీఆరే"

- బిఆర్ఎస్ విజయాన్ని ఏ శక్తి ఆపలేదు
- బిఆర్ఎస్ కు తిరుగులేదు... వనమాకు ఎదురు లేదు : ఎడవల్లి
- ఒక్కసారైనా హరిదాసులు వస్తారు... ఏరోజైనా జలగం వచ్చాడా....
- ఏజెన్సీ తండాల అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం ఎమ్మెల్యే అభ్యర్థి : వనమా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /లక్ష్మీదేవిపల్లి/ నవంబర్.16/అక్షరం న్యూస్‌బీ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే విజయానికి నాంది అని, మూడోసారి కూడా తెలంగాణ కు ముఖ్యమంత్రి కేసీఆరే నని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారంలక్ష్మీదేపల్లి మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలైన రేగళ్ల, బంగారు చేలక, పునుకుడు, మైలారం తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వనమా ను గ్రామ ప్రజలు హారతులతో స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వనమా, ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూ అందరి చూపు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉందని, కంటి ముందు అభ్యర్థి....ఇంటి ముందు అభివృద్ధి బిఆర్ఎస్ లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ విజయాన్ని ఏ శక్తి ఆపలేదని, వనమా కు ఎదురులేదని బి ఆర్ ఎస్ కు తిరుగు లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే విజయానికి నాంది అని, బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే ఏజెన్సీ ప్రాంతాలతో పాటు తండాల అభివృద్ధి జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలైన బంగారుచెలక, ఉల్వనూరు లకు రోడ్డు వేయించిన ఘనత తమదేనన్నారు. తనను మళ్లీ గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తానని అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. గిరిజన ప్రాంతాలలో పోడు భూములు సాగు చేసుకునే రైతులకు 5000 పట్టాలు అందజేశానని, దళిత బంధు, రైతుబంధు, బీసీ, మైనార్టీ బందులతో, షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అందుకు నియోజకవర్గ ప్రజల సహకారం కావాలని ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి ఒక్కరోజు సంక్రాంతి పండుగ నాడు హరిదాసులైనా కనబడతారు కానీ ఏనాడైనా ఏజెన్సీ ప్రాంతాలలో జలగం వెంకట్రావు కనిపించాడా అని ప్రశ్నించారు. అటువంటి వ్యక్తులకు ఓటేయకుండా దూరంగా ఉంచాలని, ప్రజల మధ్య ఉండి ప్రజలకు సేవ చేసే తనకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. మోస పూరితపు మాయ మాటలతో ప్రజల మధ్యకు ఓట్లు అడిగే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి మాటలు నమ్మొద్దని సూచించారు. ప్రచార కార్యక్రమాల్లో బి ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బి.అర్.యస్ ప్రభుత్వమే : ఎడవల్లి కృష్ణ

- ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో యంపి వద్దిరాజు రవిచంద్ర చేతుల మీద 250 కుటుంబాలు బీఆర్ఎస్ లో చేరిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.16/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బి.అర్.యస్ ప్రభుత్వమే నని ఎడవల్లి కృష్ణ అన్నారు. గురువారం 23,33 వార్డులోని సుమారు 250కుటుంబాలు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన చేరికల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన యంపి వద్దిరాజు రవిచంద్ర 250 కుటుంబాలను బీఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వద్దిరాజు రవి , ఎడవల్లి మాట్లాడుతూ అందరి బంధువు, పేదల పెన్నిధి ,వనమా వెంకటేశ్వరరావు బీఆర్ ఎస్ పార్టీ కారు గుర్తు పై మి అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు .రాబోయేది బి.అర్.యస్ ప్రభుత్వమని ,అబివృద్ధికి మారు పేరు కేసీఆర్ అని, అందరూ తప్పకుండా గుర్తుంచుకొని కారు గుర్తు పై ఓటు వేసి కొత్తగూడెం నియోజ కవర్గం ను అభివృద్ధి బాటలు వేయాలని వనమా కి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

## "అభివృద్ధికి ఓటు వేద్దాం.. వనమాను గెలుపించుకుందాం "

- కొత్తగూడెం గడ్డపై గులాబీ జెండా ఎగరాలి : మిట్టపల్లి కిరణ్
- 24వ వార్డులో కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ తో కలసి ఇంటింటి ప్రచారం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.16 /అక్షరం న్యూస్‌బీ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి అని , వనమా తోనే కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందని మిట్టపల్లి కిరణ్ ఆ వార్డు కౌన్సిలర్ సత్యభామ తో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి వనమా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. 24వ వార్డులో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలను నమ్మవద్దని, కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ని భారీ మెజార్టీతో గెలిపించాలని, బీఆర్ఎస్ యువ నాయకులు మిట్టపల్లి కిరణ్ ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటి గడపను తట్టి ఓటర్లను పలకరించి



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని అభ్యర్థించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వనమా చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పకుంగా అమలు చేసి తీరుతారని స్పష్టం చేశారు. ప్రతి పక్షనాయకులు మోసపూరిత హామీలతో వస్తున్నారని వారిని నమ్మి ఓటు వేయవద్దని కోరారు. గతంలో ఇవ్వని హామీలను సైతం సీఎం కేసీఆర్ పక్కాగా అమలు చేస్తున్నారని తెలంగాణ వచ్చాక అధికార బిఆర్ఎస్ పార్టీ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనబడుతుందన్నారు. వనమా వెంకటేశ్వరరావును గెలిపిస్తే కొత్తగూడెం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఓటర్లకు వివరించారు. ఉద్యమ గడ్డ అయిన కొత్తగూడెంలో గులాబీ జెండా ఎగరాలని అందుకు ఓటర్లంతా కారు గుర్తుకు ఓటు వేసి వనమాను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో వార్డ్ సభ్యులు బొమ్మల శ్రీను, మొలుగురి ప్రసాద్, అనుముల సాయి, ఎల్లంకి సాగర్, కోరం సాగర్, శివ, వేముల నరేష్, కే జగదీశ్, బి శ్రీనివాస్, మొయిన్, లక్ష్మణ్, అప్రోచ్ మాటూరి విష్ణు, మొలుగురి పవన్, కోరి రాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# "కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు"

**చెప్పుకోదగిన అభివృద్ధి తాజా మాజీలకు లేదు**

**గులాబీ దండును తరిమేద్దాం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ ఏజెన్సీలో కూనంనేని విస్తృత ప్రచారం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్.16 /అక్షరం న్యూస్‌బీపాల్వంచ మండల పరిధిలోని కొత్త గుంపు, బంజారా, మల్లారం, నరసింహసాగర్, కొత్తూరు, లక్ష్మీదేవిపలి, ఉలవనూర్, ఎస్సీ కాలనీ తదితర ఏజెన్సీ గ్రామాల్లో కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిజెఎస్ శ్రేణులు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల పొలిమేరల్లో మహిళలు, యువకులు కూనంనేనికి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ఏజెన్సీలో చేసిని అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసి ఇంటింటికి తిరిగి ఓటును అభ్యర్థించారు, ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనా సాగించారని, కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో గతంలో జరిగిన అభివృద్ధి మినహా చెప్పుకోదగిన అభివృద్ధి తాజా మాజీలకు లేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలను, అర్హులను తమ ఇండ్ల చుట్టూ తిప్పుకొని మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చగలిగే సత్తావున్న కాంగ్రెసును అధికారంలోకి తెచ్చేందుకు, కొత్తగూడెంను అభివృద్ధి చేసుకునేందుకు కంకికొడవలి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగ సీతారాములు ఎర్రం శెట్టి ముత్తయ్య, జానకి రెడ్డి, కొండా వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు, బుడగం నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, వేములపల్లి శ్రీను, వెంకన్న, పొలానూర్ సర్పంచ్ వాసం రుద్ర, ఉపసర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి గెలుపు ఖాయం

దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్ 16, (అక్షరం న్యూస్)

దుబ్బాక గడ్డపై బిజెపి గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సుధా రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరి పల్లి, బందారం, నర్సంపేట గ్రామాల్లో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయించినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఉప ఎన్నికల్లో రఘునందన్ రావు గెలిచాక మూడు సంవత్సరాల కాలంలోనే దుబ్బాక ప్రజల కోసం అసెంబ్లీలో కొట్లాడి పనులు చేయించారని పేర్కొన్నారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలకు ఏ తరహాలో నిదులు వస్తున్నాయో మన దుబ్బాకకు నిధులు రావాలంటే మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీశైలం, మధు, కరుణాకర్, భాను, వేణు, స్వామి, నరేష్, అనిల్, హరీష్, మహేందర్, మహేష్, రజనీకాంత్, శ్రీకాంత్, నాగరాజు, వినోద్, ప్రవీణ్, అరవింద్, కర్ణాకర్, భాను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.....



## చాపగాని తండాలో ఇంటింటా ప్రచారం

అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 17 (అక్షరం న్యూస్)

అక్కన్నపేట మండలంలోని చాపగాని తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోతు శ్రీనివాస్ నాయక్ అధ్వర్యంలో ఇంటింటా విసృత ప్రచారం నిర్వహించారు. చాపగాని తండా తో పాటు పెరుమాళ్ళ బండ తండా, తెల్లపలుగు తండాల్లో ఇంటింటికి మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లను వివరించారు. ఈ సంధ్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అండదండలతో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తండాల్లో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వారి దౌర్జన్యాలను అరికట్టడానికి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు గుగులోతు రాజేందర్, గుగులోతు తిరుపతి( పవన్ ),గుగులోతు గుగులోతు గణేష్, భూక్యా భీమా, రాజేందర్,గుగులోతు కోమరి, గుగులోతు మహేందర్, గుగులోతు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సి విజిల్ యాప్‌కు పిర్యాదు చేస్తే 100 నిమిషాల్లోగా చర్యలు

- **జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 95 మంది అభ్యర్థులు పోటీ**
- **జిల్లాలో మొత్తం 9,66,439 మంది ఓటర్లు**
- **దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు ఇంటి నుండి ఓటుహక్కు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం / నవంబర్.16/ అక్షరం న్యూస్‌బీ నామినేషన్ల పరిశీలన, ఉపసంహారణ తదుపరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొత్తం 95 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో పోటీలో ఉన్న అభ్యర్థులు, పోస్టల్ బ్యాలెట్ ఫారం 12, 12 డి, ఓటరు సమాచార స్లిప్పులు పంపిణి, వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సీజర్సు సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, శాంతిబద్రతలు పర్యవేక్షణ పరిశీలకులు తదితర అంశాలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



### జిల్లాలో ఈ నెల 33వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఐదు నియోజకవర్గాల్లో

136 మంది అభ్యర్థులు, 211 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని, 18వ తేదీన పరిశీలనలో 16 మంది అనర్హులుగాను, 15వ తేదీన 25 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. పినపాకలో 18 మంది, ఇల్లందులో 20 మంది, కొత్తగూడెంలో 30 మంది, అశ్వారావుపేటలో 14 మంది, భద్రాచలంలో 13 మంది మొత్తం 95 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. వీరిలో గుర్తింపు పొందిన రాష్ట్ర జాతీయ పార్టీల నుండి 20 మంది, రిజిష్టర్డ్ పొలిటికల్ పార్టీలు (గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీలు కాకుండా) 28 మంది, స్వతంత్ర్య అభ్యర్థులు 47 మంది ఉన్నట్లు చెప్పారు.

### ఈ నెల 10వ తేదీన ప్రకటించిన తుది ఓటరు జాబితా ప్రకారం

జిల్లాలో 471745 మంది పురుషులు, 494650 మంది మహిళలు, 44 ఇతరులు మొత్తం 966439 మంది ఓటర్లున్నట్లు చెప్పారు. వీరిలో 732 మంది సర్వీసు ఓటర్లు, దివ్యాంగులు 13678 మంది, 18-19 సంవత్సరాల వయస్సున్న 27490 మంది, 80 సంవత్సరాలు పైబడిన వారు 13106 మంది ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బందికి 4500 పోస్టల్ బ్యాలెట్లు, అలాగే దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు 725 పోస్టల్ బ్యాలెట్లుకు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగానికి ఈ నెల 20వ ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయం ద్వారా షెడ్యూలు తయారు చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు, బూతుస్థాయి అధికారులు, పోలింగ్ ఏజెంట్లుతో ఇంటికెళ్లి వీడియో గ్రఫి ద్వారా ఓటుహక్కు వినియోగానికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఐదు నియోజకవర్గాల్లో ఓటుహక్కు వినియోగానికి అవసరమైన ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ కార్యక్రమం జరుగుతున్నట్లు చెప్పారు. ఓటరు స్లిప్పులు పంపిణి బూతుస్థాయి అధికారులు ద్వారా పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. స్లిప్పులు పంపిణి సమాచారం పోటీచేయు అభ్యర్థులకు, బూతు ఏజెంట్లుకు అందచేస్తున్నట్లు చెప్పారు. 1095 పోలింగ్ కేంద్రాల్లో 300 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్నాయని చెప్పారు. 512 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

### జిల్లా లో ఇప్పటి వరకు రూ 6,85,11,795 నగదు పట్టివేత

జిల్లాలో ఇప్పటి వరకు 2,93,73,711 నగదు, 2,48,01,338 మద్యం, ఇతర వస్తువులు మొత్తం కలిపి 6,85,11,795 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు ముగ్గురు సాధారణ పరిశీలకులు, ఇద్దరు వ్యయ పరిశీలకులు, శాంతిబద్రతలు పర్యవేక్షణకు ఇద్దరు పర్యవేక్షకులను ఎన్నికల సంఘం నియమించినట్లు చెప్పారు. పినపాక, ఇల్లందు నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన హరికిషోర్ ఉదయం 9-10 గంటల మధ్య ఐటిసి విశ్రాంతి భవనం, సారపాక, బూర్గంపాడు మండలంలో ప్రజలకు, రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంటారని (6303713285, కొత్తగూడెంనకు నియమించిన సాధారణ పరిశీలకులు కమల్ కిషోర్, ప్రతి రోజు సాయంత్రం 4-5 గంటల వరకు సింగరేణి విశ్రాంతి భవనం (ఇల్లందు గెస్ట్‌హౌస్) నందు ప్రజలకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందుబాటులో ఉంటారని (6303743371) చెప్పారు. అలాగే భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఎస్ గణేష్ సింగరేణి విశ్రాంతి భవనం (ఇల్లందు గెస్ట్ హౌస్) నందు సాయంత్రం 5-6 మధ్య ప్రజలకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు (6303715534) అందుబాటులో ఉంటారని చెప్పారు.

### ఎన్నికలకు సంబంధించిన అంశాలపై నేరుగా కలిసి పిర్యాదు

ఎన్నికలకు సంబంధించిన అంశాలపై నేరుగా కలిసి పిర్యాదు చేయొచ్చునని ఆమె సూచించారు. వ్యయ పరిశీలకులు అజయ్‌పాల్ లాల్‌చంద్ పినపాక, భద్రాచలం, సంజీబ్‌కుమార్ పాల్ ఇల్లందు నియోజకవర్గానికి వ్యయపరిశీలకులుగా వ్యవహరించనున్నట్లు చెప్పారు. శాంతిబద్రతలు పర్యవేక్షణకు స్వపన్ సర్కార్ పినపాక, ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాలు, జయంత్‌సింగ్ అశ్వారావుపేట నియోజకవర్గాల్లో శాంతిబద్రతలు పర్యవేక్షణకు నియమించినట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా తక్షణమే సి విజిల్ యాప్‌కు పిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో టీములు పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాయని చెప్పారు. ప్రచారాలకు సంబంధించిన అనుమతులు సువిధ యాప్ ద్వారా 48 గంటల్లో అందచేయుటకు అవకాశం ఉందని, అనుమతుల కొరకు సువిధ యాప్‌ను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో డిపిఆర్ ఓ శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రచారంలో జూలు విదిల్చిన సింహం"

- **హంగు లేదు... ఆర్భాటం అంతకన్నా లేదు సింపుల్ గా వినూత్న రీతిలో ప్రచారంలో దూసుకుపోతున్న జలగం**
- **చేసిన అభివృద్ధి చూపి ప్రజల మన్ననలు పొందుతున్న సర్దార్ జలగం వెంకట్రావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నవంబర్.17 అక్షరం న్యూస్‌బీ తండ్రి దివంగత సర్దార్ జలగం వెంగళ్రావు వారసత్వం... తండ్రి దివంగత వెంగళ్రావు రాజకీయ చతురతను అందిపుచ్చుకున్న కొత్తగూడెం నియోజకవర్గ ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి జలగం వెంకట్రావు ప్రచారం లో దూసుకుపోతున్నారు. ఏ గ్రామానికి వెళ్లినా జలగం కు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. ఆయనకు మద్దతుగా భారీగా చేరికలు కూడా తెరవెనుక జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో జలగం ను ప్రజలు పూలు జల్లి దివిస్తున్నారు. సైలెంట్ గా ఎంట్రీ ఇచ్చి నామినేషన్ వేసిన జలగం ప్రచారం ఎలా ఉంటుందో నని తిక మక పడ్డ ప్రత్యర్థులు ఆయన వదిలిన సింహం గుర్తు బాగానే వర్కవుట్ అవుతోంది. జలగం ఇచ్చిన ఎంట్రీ లెట్ గా నైనా లేటెస్టుగా ప్రజల్లో ట్రెండ్ అవుతోంది. గెలుపు ఓటములు అటుంచితే ఒక ఇండిపెండెంట్ అభ్యర్థికి ఇంతలా క్రేజ్ ఎప్పుడు



చూడలేదని ,ఆయన అభిమానులు స్వచ్ఛందంగా చేస్తున్న ప్రచారం రాజకీయ విశ్లేషకుల్లో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు . లెట్ గా ప్రచారం మొదలు పెట్టిన జలగం హుందాగా ప్రజల్లో వెళ్లి తాను చేసిన అభివృద్ధి చూపి ఓట్లు అభ్యర్థిస్తున్నారు .

జలగం వెంకట్రావు ఎమ్మెల్యే గా ఉన్నపుడు ఆయన నిర్మించిన ,నిర్మించ తలపెట్టిన కొత్తగూడెం వ్యాప్తంగా ప్రధాన రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్, చింతల చెరువుని మినీ ట్యాంక్ బండ్ గా మార్చుట , నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కృషి విజ్ఞాన కేంద్రం, పాత కొత్తగూడెం లో కేజీ టూ పీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కిన్నెరసాని ని పర్యాటక కేంద్రం గా ఏర్పాటు చేసి బోటింగ్ ఏర్పాటు ,కిన్నెర సానిలో అద్దాల మెడ పునర్నిర్మాణం, కేటీపీస్ 7వ దశ పనుల ప్రారంభం, రోడ్లు, మరియు కాలువలు ఏర్పాటు, కొత్తగూడెం ని జిల్లా కేంద్రం గా ఏర్పాటు , సెంట్రల్ పార్క్ ,హెరిటేజ్ హోటల్ ,లక్ష్మీదేవి పల్లి ముర్రేడు వాగుకు నూతన బ్రిడ్జి ,మాత శిశు ఆరోగ్య కేంద్రం ,సమీకృత కలెక్టరేట్ ,మెడికల్ కాలేజ్ తదితర ఆయన హయాంలో చేసిన అభివృద్ధి పనులు చూపి ఓటర్ల దృష్టినీ తన వైపు తిప్పుకుంటున్నారు. ఆయన వినూత్నమైన ప్రచారానికి శ్రీకారం చుట్టారు ఎక్కడైతే జలగం కు 2018లో జరిగిన ఎన్నికల్లో ఓట్లు తక్కువగా పోల్ అయ్యాయో అక్కడే ఆయన ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. ఎక్కడైతే ఆయనకు వ్యతిరేకంగా ఓట్లు వేయలేదో అక్కడే ఆయనకు జనం బ్రహ్మ రథం పలుకుతున్నారు. ఏది ఏమైనా జలగం ఎంట్రీ ప్రత్యర్థుల్లో వణుకు మొదలైందని ,ఎప్పుడైతే జలగం వదిలిన సింహం జూలు విదిల్చిందో ప్రత్యర్థులు తలలు పట్టుకునే రేంజ్ లో జలగం ప్రచారం సాగుతోందని పలువురు భావిస్తున్నారు .ఇక ఆయనకు మద్దతుగా తెరవెనుక స్థానిక కౌన్సిలర్లు ,సర్పంచుల లిస్ట్ చాలానే ఉందని పలువురు భావిస్తున్నారు.

# పొన్నం ప్రభాకర్ నీతి నిజాయితీతో పనిచేసే వ్యక్తి

- **ఏఐసీసి సర్వేల్లో పొన్నం ప్రభాకర్ విజయం ఖాయం**
- **పదేళ్లలో నియోజకవర్గం మరింత వెనుకబడిపోయింది**
- **ఆంధ్ర ప్రదేశ్ పిసిసి గిడుగు రుద్ర రాజు**

అక్కన్నపేట/సిద్దిపేట,నవంబర్ 16(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నీతి నిజాయితీతో పనిచేసే వ్యక్తి అని ఆంధ్రప్రదేశ్ పిసిసి గిడుగు రుద్రరాజు అన్నారు. అక్కన్న పేట్ మండలం లో పొన్నం ప్రభాకర్ ప్రచార కార్యక్రమంలో రుద్ర రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఢిల్లీలో ఉన్న రాజకీయ సంబంధాలతో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పొన్నం తప్పకుండా కృషి చేస్తారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గం వెనుకబడిపోయిందని అన్నారు. ప్రతి ఒక్కరితో కుటుంబ సభ్యుడిగా మెలగడం పొన్నం కు ఉన్న తత్వమని, పొన్నం ప్రతి ఒక్కరిని ఆదరిస్తాడని అన్నారు. ఎలాంటి వ్యాపారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని ఇముడ్చుకుని, దాని కోసం పని చేసే వ్యక్తి పొన్నం అన్నారు. అతి చిన్న వయసులోనే ఎంపి గా గెలిచి, 33 మంది ఎంపి లకు కన్వీనర్ గా వ్యవహరించి, మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి పొన్నం అని అన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంత భేదాలు లేకుండా బడుగు బలహీన వర్గాల నాయకుడిగా పొన్నం గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే గా గెలిపించుకుంటే, మీ కుటుంబ సభ్యుడిగా ఉండి, మి సమస్యలను పరిష్కరిస్తాడని అన్నారు.రుద్ర రాజు తో పాటుగా పొన్నం ప్రచారంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

**సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి పెండేల బిక్షపతి.**



16 నవంబర్ (అక్షరం న్యూస్):ఆత్మకూరు మండలం హౌజుబుజుర్గు గ్రామంలో పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కై గురువారం బారాసా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పరకాల లో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు నియోజవర్గం లోని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ నిరంతరం సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడుతున్న ధర్మారెడ్డి గెలుపు ఖాయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాలు ప్రజల విశ్వాసాన్ని పొందడం లో విఫలం అయ్యాయని ఢిల్లీ, కర్ణాటక నుండి వచ్చిన టూరిస్ట్ నాయకులు ఎన్నికలు అవ్వగానే వెళ్ళి పోతారని, కేసిఆర్, ధర్మన్న మాత్రమే ఎల్లపుడూ పేద ప్రజలకు అండగా ఉండి రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో మరింత ముందుకు తీసుకెళ్తారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్,యాకుబ్, సర్పంచ్ రబీయా బీ-హుస్సేన్ ,మండల నాయకుడు బాజీ,మండల యూత్ నాయకుడు పెండేల కర్ణకర్,రత్నాకర్ వార్డు సభ్యులు ,హుస్సేన్,దుప్పటి శంకర్, సీనియర్ నాయకుడు నీలం కుమార్, మంగల్లపెల్లి కొమురయ్య, మామిడి కుమార్, దామెర సత్యం,జన్న చేరాలు,మహిళలు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ,నగదు,మద్యం, ఉచితాల పంపిణీల జప్తు,తదితర అంశాల పై సూచనలు

**ఎఫ్.ఎస్.టి,ఎస్.ఎస్.టి,వి.ఎస్.టి. టీమ్ ల చె సమావేశం పలు సూచనలు,ఆదేశాలు జారీ చేయడం జరిగిందిలి.....లిరామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ**



జ్యోతి నగర్ నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గురువారం, రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు ఆర్.ఓ. అరుణశ్రీ ఆధ్వర్యంలో ఎఫ్.ఎస్.టి (ఫ్లయింగ్ స్క్వాడ్స్), వి.ఎస్.టి(వీడియో సర్వేలెన్స్), ఎస్.ఎస్.టి.(స్టాటిక్ సర్వే లెన్స్) బృందాలచె సమావేశం నిర్వహించబడింది. వాహనాల తనిఖీ,జప్తుల పై పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించాలని వాహనాల తనిఖీ సమయంలో నగదు,మద్యం,రాజకీయ పార్టీల ఉచితాలు, తదితర అంశాలపై సూచనలు చేశారు.

నగదుకు సంబంధించి 50వేల కంటే ఎక్కువ ఉన్నట్లయితే 10 లక్షలవరకు రసీదులు చూపించాలని,10 లక్షలు దాటితే సంబంధిత రసీదులు ఉన్న నగదు,వాహనాన్ని జప్తు చేయాలని నిర్దేశించారు.మద్యం,బంగారం,రాజకీయ పార్టీల ఉచితలు,తదితర వస్తువులు ఉన్నట్లయితే వాటి విలువ కూడా 50వేల వరకు ఉన్నట్లయితే ఎలాంటి జప్తులు అవసరం లేదని,50 వేల కి మించి 10లక్షల లోపు ఉన్నట్లయితే రసీదులు,అనుమతులు చూపించాలని తెలియజేశారు. విలువ10లక్షలకు మించిన వస్తువులు,నగదు,మద్యం, ఉచితాలు ఉన్నట్లయితే వాటిని సంబంధించిన రసీదులు ఉన్నా కూడా జప్తు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కంప్లైంట్స్,అనుమతులు,సమాచారల కై రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఎఫ్.ఎస్.టి,ఎస్.ఎస్.టి,వి.ఎస్.టి.బృందాల కు వివరాలు అందిచాలనీ,1950 టోల్ ఫ్రీ నెంబర్,రామగుండం కంట్రోల్ రూమ్, 18004256521 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయబడ్డాయని తెలియజేశారు.ఈ సమావేశంలో రామగుండం లిరిటర్నింగ్ అధికారి అరుణశ్రీ సహాయ వ్యయ పరిశీలకులు అశోక్ కుమార్ , కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి తిరుపతి,సంబంధిత అధికారులు పాల్గన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల ఖర్చులను ఎప్పటికప్పుడు తెలపాలి

- **క్రిమినల్ కేసులు ఉంటే పత్రికా ప్రకటనలు చేయాలి**
- **సహాయ వ్యయ అధికారి అశోక్ కుమార్**

జ్యోతి నగర్ నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు రోజువారీ ఖర్చుల వివరాలు తెలుపుతూ, నామినేషన్ ఆఫీడేవేట్ లో తెలిపిన ప్రకారంగా క్రిమినల్ కేసులు ఉంటే అభ్యర్థి సొంత ఖర్చులతో ప్రముఖ తెలుగు దినపత్రికలలో మూడుసార్లు ప్రకటించిప్రజలకు తెలపాలని రామగుండం నియోజకవర్గం ఎన్నికల సహాయ వ్యయ అధికారి అశోక్ కుమార్ తెలిపారు, గురువారం రోజున మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు, పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ గడువు అనంతరం ఎన్నికలఅఫిడవిట్ లో తెలిపిన విధంగా ఏమైనా క్రిమినల్ కేసులు ఉంటే ఈనెల 18, 22 తేదీలతో పాటు 28వ తేదీ లోపు మూడుసార్లు ప్రముఖ తెలుగు దినపత్రికలలో కేసుల వివరాలు ప్రకటించి ప్రకటన ఖర్చులతో వివరాలు ఎన్నికల సహాయ వ్యయ అధికారికి అందించాలని అన్నారు, అదేవిధంగా పోటీలో ఉన్న అభ్యర్థులంతా రోజువారి ప్రచార ఖర్చులు, వాహనాలు, ప్రింటింగ్ తో పాటు ఎన్నికలకు సంబంధించిన ఖర్చులను ఈనెల 19, 23 తేదీలతో పాటు 28వ తేదీన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సహాయ వ్యయ అధికారికి అందజేయాలని అన్నారు, ఖర్చులు వివరాలు మూడుసార్లు ,పత్రిక ప్రకటనలు, మూడుసార్లు తెలుపని అభ్యర్థులపై ఎన్నికల నియమావళి ప్రకారం నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని, ప్రచార వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు, కాగా ఎన్నికల ప్రచారంపై ప్రత్యేక బృందాలు వివరాలు సేకరిస్తున్నాయన అన్నారు ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థి.40 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందని వివరించారు



## ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతల పర్యవేక్షణకై పోలీస్ కవాతు

మహబూబాబాద్/ పెద్దవంగర/ నవంబర్16/ అక్షరం న్యూస్/. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ శాంతి భద్రత ల దృష్ట్యా ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఓటర్లకు అవగాహన కొరకు గురువారం రోజున సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,మండల సబ్ ఇన్స్పెక్టర్ పిల్లలు రాజు ఆధ్వర్యంలో పెద్దవంగర మండలంలోని వండే కొత్తపల్లి, బొమ్మకళ్ళు గ్రామాలలో కేంద్ర బలగాలు బిఎస్ఎఫ్ సిబ్బంది తో పోలీసుల కవాతు నిర్వహించడం జరిగింది. ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



## కారు వీడి కాషాయ కండువ కప్పుకున్న లావణ్య శ్రీధర్...!

- **బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ ఇచ్చిన మాజీ కౌన్సిలర్ రాపెల్లి లావణ్య-శ్రీధర్.**
- **కండువా కప్పి ఆహ్వానించిన చెన్నమనేని వికాస్ రావు.**

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, నవంబర్ - 16 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల వేములవాడ పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాపెల్లి లావణ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రాపల్లి శ్రీధర్ బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.రాపెల్లి శ్రీధర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా.బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వికాస్ రావు ఆధ్వర్యంలో నేడు బీజేపీలో చేరారు. అనంతరం రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావును ఘనంగా సన్మానించారు.బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండాలి



**- ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్.**

రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట /అక్షర%శీ% న్యూస్/ సెప్టెంబర్ :16

ఈనెల 30 తారీఖున జరగనున్న అసెంబ్లీ జనరల్ ఎలక్షన్ లను దృష్టిలో ఉంచుకొని ఎక్సైజ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీ ఎ.విజయ్ భాస్కర్ రెడ్డి మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ యస్. పంచాక్షరీ తెలిపారు. వచ్చే ప్రతి పిర్యాదు స్వీవకరించి తక్షణమే స్పందించాలని , దొరికిన ప్రతి కేసు రిజిస్టర్ చేయాలని , అనుమానస్పద వాహనాల తనిఖీ చేయాలని మరియు మద్యం వివరాలు ఎప్పటికప్పుడు అందివ్వాలని సూచించారని ఎక్సైజ్ సి.ఐ.శ్రీ ఎం.పి.ఆర్. చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో బాగంగా నల్లపోచమ్మ మద్యం షాపును క్షుణ్ణంగా తనిఖీ చేశారన్నారు. ఇక్కడ గుడుంబా ముడిసరుకైన బెల్లం మరియు పటిక రవాణా జరిగే అవకాశం ఉందని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఇతర రాష్ట్రాల వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేసి ఇతర రాష్ట్రాల మద్యం మరియు నిషేధిత గంజాయి రాకుండా అరికట్టాలని కోరారు,ఇట్టి కార్యక్రమంలో ఈ యస్ యస్ పంచాక్షరీ మరియు సిబ్బంది పాల్గొన్నారు. గొల్లపల్లి శివారు లో ఆకస్మిక వాహనాల తనిఖీలు చేశామని ఎటువంటి నేరాలు దొరకలేదని సి.ఐ.తెలిపారు.

## బిజెపిలో చేరికలు..



నవంబర్ - 16 (అక్షరం న్యూస్):

అత్మకూర్ మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు గౌని సారంగం, ఆరేల్లి మోహన్ రాజు, గుర్రం ప్రభాకర్ ,మహిళ మండలి నాయకులు వేములపల్లి శ్రీలత, నాగన బోయిన రాజక్క, గుండెబోయిన రాధిక, అక్కంపేట గ్రామానికి చెందిన బొల్లె బోయిన రాజయ్య లు గురువారం బిజెపి లో చేరారు. వారికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య, వంగాల సమ్మిరేడ్డి, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ చెప్పే మాయమాటలు నమ్మొద్దని ఆ పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లిందని అన్నారు, నరేంద్ర మోడీ పై విశ్వాసంతో బీజేపీలో పలువురు చేరుతున్నారని తెలిపారు. పరకాల బిజెపి అభ్యర్థి పగడాల కాళి ప్రసాద్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దేశంలో, తెలంగాణ లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కన్నె బోయిన రాజయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బిజెపి ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులపురం, శ్రవణ్ కుమార్ ,మాజీ సర్పంచ్ గుల్లపల్లి వెంకటేశ్వర్లు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బలవంతుల రాజు , వంగాల బుచ్చి రెడ్డి, మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ, ఎంపీటీసీ బయ్యా రమ రాజు, మాజీ సర్పంచ్ పలుకల మంజుల, మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, మండల కార్యదర్శులు బయ్య పైడి, జిట్టే మధు ,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తమ మద్దతు బిఆర్ఎస్ కే విశ్వబ్రాహ్మణ సంఘం



కోహెడ/సిద్ధిపేట,నవంబర్ 16(అక్షరం న్యూస్) కోహెడ విశ్వబ్రాహ్మణులమంతా బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కే తమ మద్దతు ఇస్తామని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సింగల్ విండో చైర్మన్ మాట్లాడుతూ అవృద్ధికి ఓటు వేసి గెలిపించాలన్న కోహెడ మండల కేంద్రంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం కులమత బేధం లేకుండా నిరుపేదలకు మరియు అనేకమైన దేవాలయాలకు మరియు అభివృద్ధి తన లక్ష్యంగా పెట్టుకున్న సతీష్ కుమార్ ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోహెడ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తిప్పారపు నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణరావు భైరనేని సుకుమార్ రావు గౌరవాధ్యక్షులు తిప్పారపు నరసింహస్వామి ఉపాధ్యక్షులు ఉల్లెంగల లక్ష్మీనారాయణ గూడూరి రవీందర్ లింగా చారి నరేష్ సదానందం తిప్పారపు రాములు స్వామి శ్రీనివాస్ రేవోజు రవీందర్ లక్ష్మీనారాయణ కనకయ్య సురేందర్ శరత్ అజయ్ వనపర్తి కనకయ్య బాల కనకయ్య శ్రీనివాస్ హరీష్ సాయి కిషోర్ భూపాల చారి మైపాల్ తదితరులు పాల్గొన్నారు

## ప్యాక్స్ చైర్మన్ దేవేందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



కోహెడ/సిద్ధిపేట,నవంబర్ 16(అక్షరం న్యూస్)కోహెడ మండల కేంద్రంలో ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ వొడితల సతీష్ కుమార్ కు మద్దతుగా విస్తృత నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీష్ కుమార్ ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా హెూటల్స్, కిరాణా సముదాయాలు, బట్టల దుకాణాలు, కూరగాయలు షాపుల నిర్వాహకులను ఓట్లు అభ్యర్థిస్తూ జహంగీర్ హెూటల్ లో సరదాగా చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు మిర్చీలు వేసారు. కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే సంక్షేమం, అభివృద్ధి గురించి కూడా ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి దృష్ట్యా సతీష్ కుమార్ విజయం ఖాయమయిందని భారీ మెజారిటీ కోసం మాత్రమే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో...మండల కో ఆప్షన్ ఖాదిర్, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, వార్డు సభ్యులు ర్యాగటి బాబు, ముంజ సంపత్, బండ వెంకటస్వామి, పేర్యాల లక్ష్మణ్ రావు, భైరినేని సుకుమార్, బబ్బురు శ్రీనివాస్, వేల్పుల నారాయణ, పేర్యాల రవీంధర్ రావు, తలారి నర్సయ్య, వేల్పుల జాన్, బస్వరాజు చంద్రయ్య, వేల్పుల శంకర్, ముంజ కుమార్, బస్వరాజు రాకేశ్, నక్క రమేష్, వేల్పుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం..

- **ఎర్రబెల్లి నీ ఊసరవెల్లి డ్రామాలు ఇంకెన్నాళ్లు..**
- **ఈసారి పాలకుర్తి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు..**
- **పాలకుర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి.**



మహబూబాబాద్/ పెద్ద వంగర/ నవంబర్16/ అక్షరం న్యూస్/.

మండలంలోని చిన్న వంగర, లొట్ల బండతండా, బంగారుచెలిమి తండా గ్రామాలలో గురువారం నాడు పాలకుర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లెగా రామ్మోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం లో గత 15 ఏళ్లుగా ఉండి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కానీ ఉద్యోగ అవకాశాలు కానీ కల్పించలేదు అని వంద పడకల ఆసుపత్రి గాని డిగ్రీ కళాశాలలు గాని టెక్స్టైల్ పార్కులు ఇస్తమని ఇయలెదు, గ్రామాలల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని దయాకర్ రావు కేవలం హామీలకి పరిమితం అయ్యారని ఆరోపించారు. ప్రజలను నా మీటింగ్లకు వచ్చిన వారికి మాత్రమే పింఛన్లు, ఉద్యోగాలు ఇస్తామని లేకపోతే పింఛన్లు బందు చేస్తామని ప్రజలను బెదిరించడం భయభ్రాంతులను చేయడం లాంటివి చేసి ఓట్లు దండుకుని సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. దయాకర్ రావు నీ ఆటలిక సాగవు నువ్వు అక్రమంగా సంపాదించిన వేల ఎకరాల ఆస్తులు నీ భూకబ్జాలు అన్ని బయటికి తిసి ప్రజలు నీకు బుద్ధి చెప్పే రోజులు ఆసన్నమయ్యాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చారు కానీ ఈ దగా కోరు కేసీఆర్ ఏ ఒక్క రోజు కూడా నరేంద్ర మోడీ గురించి చెప్పకపోగా మా ప్రభుత్వమే ఇస్తుందని మాయ మాటలు చెప్పి ప్రజలను తప్పు ద్రోవ పట్టిస్తున్నారు. నీళ్ల నిధులు నియామకల కోసం తెచ్చుకున్న తెలంగాణ నేడు ఒక కుటుంబానికే పరిమితం అయింది. ఎందరో విద్యార్థుల ఆత్మ బలిదానాల నుండి వచ్చిన తెలంగాణ అప్పుల రాష్ట్రంగా చేశారని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, మరోసారి ప్రజలు మోసపోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి రంగు రాములు,మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, ఎంపిటిసి ఝాన్సీ,గ్రామ బూత్ అధ్యక్షుడు నరసింహ,కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక...!

**వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ , ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్..**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ -16 (అక్షరం న్యూస్):

వేములవాడ పట్టణానికి చెందిన పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు మాజీ అధ్యక్షులు పిట్టల మనోహర్ మరియు అవధూత రజనీకాంత్, నరాల శ్రీనివాస్, పుప్పాల భాను కృష్ణ, కర్ల శ్రీకాంత్, జెట్టి శేఖర్, దాసరి శ్రీనివాస్, గుండవేని రవీందర్, కోయాల్కర్ శశి, పూర్ణం శెట్టి నాగరాజు, కద్దుల తిరుపతి, సుంకరనేని వంశీకృష్ణ, శ్యామ ప్రశాంత, మొగిలి సుజాత, పిట్టల వెంకటేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అడ్వకేట్ చేయడం చాలా సంతోషదాయకమని అందుబాటులో ఉండే వ్యక్తిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించవలసిందిగా ఆయన ప్రజలను కోరారు. మీ బిడ్డను మీ పేద బిడ్డను నాలుగు సార్లు ఓడిన ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వ్యక్తిని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించవలసిందిగా పేరుపేరునా పొరడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్ బింగి మహేష్, నాయకులు కూరగాయల కొమరయ్య చిలుక రమేష్, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, బొందిలా మహేష్, వలి, కనికరపు రాకేష్, ముప్పిడి శ్రీధర్, కొలకాని రాజు నేరెళ్ల శ్రీధర్, తుమ్మ మధు గుర్రం తిరుపతి, వస్తాది కృష్ణ ,నాగుల రాము, తోట లహరి, అరుణ్ తేజ చారి, సాయిని అంజయ్య, వరిజే మల్లేశం, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ వాళ్ళ మాటలు నమ్మొద్దు...

- అన్ని అబద్ధాలే మాట్లాడుతారు
- మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



మెదక్ బ్యూరో/ నర్సాపూర్ / 16( అక్షరం న్యూస్):

కాంగ్రెస్ వాళ్లు అన్ని అబద్ధాలే మాట్లాడుతారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎద్దేవా చేశారు. గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మాట్లాడుతూ... నర్సాపూర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించమన్నారు. కాంగ్రెస్ వాళ్లు చెప్పి అసత్య ప్రచారాలకు ప్రజలు మోసపోవద్దన్నారు. పదేళ్ల పాలనలో 65 దీనిలో అభివృద్ధి చేసి చూపించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

### గులాబీ మయంగా మారిన నర్సాపూర్...

ఎన్నికల ప్రచార ఆశీర్వాద సభకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు... ఆరు మండలాల నుండి వేల సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు అంచర్లు నర్సాపూర్ పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. నర్సాపూర్ ఎటువైపు చూసిన గులాబీమంగా మారిపోయింది. సీఎం కేసీఆర్ స్పీచ్ చేస్తుండగా అభిమానులు చెప్పట్లతో అర్షద్వనాలు చేశారు.

### గాలి అనిల్ కుమార్ చేరిక...

ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.

## కడియం శ్రీహరి భారీ మెజారిటీతో గెలుపు ఖాయం

- సర్పంచ్ ల ఫోరంజిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 16:

మండలం కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశానుసారం ఈనెల 20వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలుపించడం కోసం గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచుల ఫోర %శీ%జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ మాట్లాడుతూ..ప్రతి కార్యకర్త కడియం శ్రీహరిని లక్ష మెజారిటీతో గెలుపించడం కోసం అందరూ సమ న్వయంగా,ఎటువంటి విభేదాలు లేకుండా బాధ్యతగా కృషి చేయాలని కోరారు, ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొల్లం అజయ్, మహమ్మద్ బాసు మియా, యాదరాములు, కర్మికొండ వెంకటేశ్వర్లు,దుబ్బాక నాగేష్, మధు, గూడ కిరణ్, సల్మాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కడియంను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం జెడ్పీటీసీ ప్రచారం



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబర్16: స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం స్థానిక జడ్పీటీసీ బొల్లం అజయ్ (మణికంఠ ) మండల కేంద్రంలో గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో సెలూన్ షాప్‌లో షేవింగ్ చేస్తూ కడియం శ్రీహరిఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికార దాహంతో వాపెక్కిన 'గంగుల'

- హస్తం దే అధికారం పక్కా
- దొసుకున్నది, దాసుకున్నదంతా కక్కిస్తాం
- కమలాకర్ మోసాలను అరికడుదాం
- కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్



కరీంనగర్ జిల్లా బ్యూరో,16 నవంబర్ (అక్షరం న్యూస్):గురువారం ఉదయం టి ఆర్ కే నగర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారానికి వచ్చిన పురమల్ల శ్రీనివాస్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. తామంతా మీ వెంటనే ఉంటామని గ్రామస్తులు హామీ ఇచ్చారు. పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ మేనిఫెస్టోను మెచ్చి పార్టీలో భారీ సంఖ్యలో ఇతర పార్టీ నాయకులు చేరుతున్నారని ఆయన తెలిపారు. ఇతర పార్టీల నాయకుల చేరుకలే కాంగ్రెస్ పార్టీ గెలుపును సూచిస్తున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్,బిజెపి పార్టీలకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజల స్వామి గౌడ్, జిల్లా ఉప అధ్యక్షుడు మడుపు మోహన్,యస్ టి సెల్ శ్రవణ్ నాయక్, వార్డ్ మెంబర్ సంపత్,బి శంకర్ సీనియర్ నాయకురాలు సిరిపురం లావణ్య, గజ్జల సుజాత, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కరీంనగర్ నియోజకవర్గం కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. శ్రీనివాస్ గతంలో స్వచ్ఛందంగా ఎవరికి ఏకష్టం వచ్చిన ఆయన దృష్టి కి వచ్చిందంటే కాదనకుండా సహాయం చేసేవారు ఆమంచి తనం ప్రజల్లో కనబడుతుంది.ఓటు ద్వారా శీనన్న రుణం తిర్చు కునే అవకాశం వచ్చింది మా ఓటు కాంగ్రెస్ కే అంటూ గ్రామస్తులు ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు ను చేతి గుర్తుకు వేయాలని కోరారు. అనంతరం కొండాపూర్ లో ఇంటిఇంటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజలా స్వామి గౌడ్, కొండపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు బుర్ర శంకర్,రవి కార్యకర్తలు,నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కొండాపూర్ లోని వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున చేరగా పురుమల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు

మల్కాపూర్, లక్ష్మీ నగర్, బద్దిపల్లి, లక్ష్మి పూర్, కొండాపూర్, నాగుల మల్యాల గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మహిళలు మంగళ హరతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటా నుదిటికి కుంకుమ తిలకం దిద్ది అన్నా నీ వెంట మేం ఉన్నామన్న అభయ హస్తం ఇచ్చారు. ఊరి ఊరికి వేలాది మంది జనం ప్రచారం లో పాల్గొన్నారు. గడప గడప కు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతు కెసిఆర్ చేసిన మోసాలను ఒక్కొక్కటిగా గుర్తు చేస్తు పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. మల్లి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికీ మంత్రి గంగుల కమలాకర్ ముందుకు వచ్చారని వొట్లు అడగటానికి మీ ఇంటికి వస్తే నిలదీయాలని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. గంగుల ఓటమి ఖాయ మన్నారు. ఓటమి భయంతో ఓటకు రూ. 10వేలు, ఒక సెల్ ఫోన్, మహిళలకు పావులెత్తు బంగారం ఇస్తున్నాడని అన్నారు. తెలంగాణను కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రజలందరిపైనా వున్నదని గుర్తు చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని వచ్చే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని నియోజక అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం లో ముందుకు వెల్లేలా చూడాలని అన్నారు. సమ్మేళనానికి వచ్చిన చేనేత కుటుంబాలను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి అంజన్ కుమార్, నాయకులు కోడూరి శంకరయ్య, కాశి పాక శంకర్, గొనే పోషయ్య, అలీ, శంకరయ్య, మహేశ్, నాయకురాలు సత్తవ్వ , గంట రమ,యన్ యస్ యు ఐ నాయకులు మునిగంటి అనిల్, మహేష్ , కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారిశ్రామిక కంపెనీలలో నిరుద్యోగులకు 200 మందికి ఉద్యోగాలు కల్పించాం..

- సంవత్సరానికి10,000 కోట్లు టాక్సీ కడుతున్నాం
- కాలేశ్వరం ప్రాజెక్టు,మిషన్ భగీరథలో కేసిఆర్ కు కోట్లు కమిషన్
- అభ్యర్థులను కొన్న ఘనత బాల్కసుమన్ కే దక్కింది
- విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా విశేషమైన సేవలు చేసాం
- చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి



మంచిర్యాలబ్యూరో,నవంబరు16, (అక్షరం న్యూస్) : వివేక్ నెలకొల్పిన వివిధ పారిశ్రామిక కంపెనీలో స్థానిక 200 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కాంగ్రెస్ అభ్యర్థి వెంకటస్వామి అన్నారు.ఆ క్రమంలో చూస్తే.. జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల హైటెక్ సిటీలో గురువారం సాయంత్రం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ చెన్నూరు అభ్యర్థి బాల్క సుమన్ తప్పుడు ప్రచారం చేస్తూ లక్షలు దొరికినట్లు ఆరోపిస్తున్నట్లు తెలిపారు. దాంతో బాల్క సుమన్ ఆరోపణలు కొట్టి పారేసారు. ప్రభుత్వానికి ప్రతి ఏడాది పదివేల కోట్లు పన్ను కట్టి వ్యాపారం చేస్తున్నట్లు బాల్క సుమన్ లాగా ఇసుక పన్ను ఎగ్గొట్టి లేదన్నారు.వివేక్ చేస్తున్న వ్యాపారంలో అన్నీ కూడా లావాదేవీలు అన్ని లీగల్ గా ఉన్నాయని ఎటువంటి ప్రభుత్వం తో తనకు సంబంధం లేదన్నారు.ఆయన వ్యాపారంలోని పారిశ్రామిక ప్రైవేట్ సంస్థలని లావాదేవీలతో ప్రజలకు నష్టం ఎలాంటి నష్టం ఉండదని పేర్కొన్నారు.

కేసీఆర్ కాళేశ్వరం,మిషన్ భగీరథ స్కీంలతో కోట్ల రూపాయల ప్రజాధనం మింగేసినట్లు ఆరోపించారు.గ్రావిటీని పరిగణనలోకి తీసుకోకుండా కాళ్ళ దగ్గర కాళేశ్వరం కట్టిన తుగ్లక్ ముఖ్యమంత్రిని విమర్శించారు.జర్నలిస్ట్ లకు సంవత్సరంలోగా ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని సింగరేణిలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 20 వేల ఉద్యోగాలు కోల్పోయినట్లు ఆ తరుణంలో చెన్నూరు నియోజకవర్గంలో అనుబంధం పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని 30 నుంచి 40 వేల ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రకటించారు. చెన్నూరు నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పుడు ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారని ముఖ్యంగా చెన్నూరులో50 బెడ్స్ ఆస్పత్రి,టౌన్ రోడ్లలో సెంట్రల్ లైటింగ్ చూపెట్టి బాల్క సుమన్ అభివృద్ధి అంటున్నట్లు పేర్కొన్నారు.అలాగే మంచిర్యాల నుంచి బెల్లంపల్లి వరకు మంచి నీటి పైప్ లైన్ స్వర్గీయ ఆయన తండ్రి కాకా హయాంలో వచ్చాయన్నారు.తాను పెద్దపెల్లి ఎంపీగా ఉన్నప్పుడు క్యాతనపల్లి రైల్వే బ్రిడ్జి కోసం నిధులు మంజూరు చేపించినట్లు గుర్తు చేశారు.అయినా కూడా ఆ రైల్వే బ్రిడ్జి ఇప్పటికి పూర్తి కాలేదని దాని ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెన్నూరులో వనరులు వాడుకోవాలి మైనింగ్ కేంద్రం ఏర్పాటుకు కృషి అన్నారు.అదేవిధంగా యువత కోసం మందమర్రి, రామకృష్ణాపూర్,చెన్నూరు లో స్కిల్ డోవలెప్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేస్తామని ఆమె ఇచ్చారు.అంతేకాకుండా అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ను చెన్నూరు లో ఏర్పాటు చేస్తామన్నారు. ఆ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీకృష్ణ,జనక్ ప్రసాద్, కాంపెల్లి సమ్మయ్య,రఘునాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ మండలంలో బడే నాగ జ్యోతక్క పర్యటనను విజవంతం చేయండి

**కొత్తగూడ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు యాదవ్**

మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 16/అక్షరం న్యూస్:- బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మన్ రావు,ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్సీ పో చంపల్లి శ్రీనివాస్ రెడ్డిల ఆదే శాల మేరకు ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈ నెల 17 న శుక్ర వారం నాడు కొత్తగూడ మండ లంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతక్క కొత్తగూడ మండలంలో పర్య టిస్తారు,ఈ పర్యటనలోముఖ్య అతిధిగా తెలంగాణ రెడ్కో చైర్మ న్ మరియు రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్, కొత్తగూడ గంగారం మండలాల ఎన్నికల ఇంచార్జ్ ఎరువ సతీష్ రెడ్డి పాల్గొంటారు,బడే నాగ జ్యోతి పర్య టన వివరాలు ఇలా వున్నాయి,ఈ నెల 17 న ఉదయం7 గంటలకుగుడితండ గుండం శివాలయం లో పూజ లు నిర్వ హించుకొని ఉదయం 7 గంటల కు తిమ్మాపురం నుం డి ప్రచారం మొదలుకొని ఉద యం 8 గంటలకు గుండంపల్లి, 8గంటల 30 నిమిషాలకు మెం డ్రాయిగూ డెం,మోకాళ్ళపల్లి,9 గంటలకు ఎంచగూడెం,9 గంట ల 20 నిమిషాలకు సాదిరెడ్డి పల్లి,10 గంటలకు కోనాపురం, 10 గంటల 30 నిమిషాలకు ఓటాయి,11 గంటలకు చిన్న తండ, 11 గంటల 30 నిమిషా లకు కుందనపల్లి, 12:గంటలకు జంగ వానిగూడెం,12 గంటల 30 నిమిషాలకు ఎర్రరం,1,10 నిమిషాలకు రంభగూడెం,మీ దుగాఎదులపల్లి,నీలంపల్లి క్రాస్ వరకు విస్తృత ప్రచారం ఉం టుంది,అనంతరం 2 గంటల 10 నిమిషాలకు పోగుళ్ల పల్లిగ్రామం లో ప్రజలు తో బోజనం అనంత రం గ్రామంలో భారీ ర్యాలీ లో పాల్గొంటారు,ర్యాలీ అనంతరం కొత్తపల్లి కొత్తగూడ బై పాస్ నుండి సాయంత్రం 3 గంటల 30 నిమిషాలకు కిష్టపురం,4 గంటలకు బీఆర్ఎస్ మండల పార్టీ కార్యా లయానికి చేరుకుం టారు,సాయంత్రం 4 గంటల 30 నిమి షాలకు కొత్తగూడ అంగడిలో ప్రచారం నిర్వహిం చి,సాయంత్రం 5 గంటలకు మైలారం,6 గంటల 30 నిమి షాలకు గుంజేడు గ్రామంలో ప్రచారం ముగింపు కార్యక్రమం ఉంటుంది,కనుక కొత్తగూడ మండలంలోని వివిధ గ్రామ కమిటీల అధ్యక్షులు కార్య దర్శులు,గ్రామ కమిటీ ముఖ్య నాయకులు సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,వార్డ్ మెంబర్లు, ఎం పీటీసీలు పిఎసిఎస్ చైర్మన్,డై రెక్టర్స్ రైతు సమన్వయ సమితి చైర్మన్లు,సభ్యులు,మండల పార్టీ ముఖ్య నాయకులు,పార్టీ అను బంధ సంగాల అధ్యక్షులు,ప్ర ధాన కార్యదర్శు లు,పార్టీ మహి ళా విభాగం సంఘాల నాయకు లు,పార్టీ జిల్లా నాయకులు,పార్టీ కార్యకర్తలు జ్యోతక్క అభిమా నులు పార్టీ శ్రేణులు పాల్గొని బడే నాగజ్యోతక్క పర్యటనను విజయవంతం చేయాలనీ కొత్త గూడ బీఆర్ఎస్ మండల అధ్య క్షులు కొమ్మణబోయిన వేణు యాదవ్ పిలునిచ్చారు.





# మంత్రి కొప్పులకు గంగపుత్రుల మద్దతు

**బీఆర్ఎస్ కే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం**

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:–ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. వెల్గటూర్ మండల కేంద్రంలో గంగ పుత్రులు గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు గంగపుత్రుల సంఘం ప్రతినిధులు ప్రకటించారు. అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వెల్గటూరు కు చెందిన 200 మంది పలువురు గంగ పుత్రులు మంత్రి కొప్పుల సమక్షంలో పార్టీ లో చేరారు. ధర్మపురి నియోజకవర్గం లో ఫిష్ ప్రసెసింగ్ యూనిట్ నెలకొల్పాలని కోరారు. అదేవిదంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఐటి రంగంలో దూసుకుపోతున్న తెలంగాణ

- **నిజామాబాద్ లాంటి పట్టణాలకు ఐటిని విస్తరించాం**
- **పెట్టుబడులతో పెరగిని రాష్ట్ర ఆదాయం**
- **రైతుబంధు దుబారా ఎలాగో నిలదీయండి**
- **కరెంట్ సమస్యలు పరిష్కరించుకుని ముందుకు సాగాం**
- **నిజామాబాద్ సభలో సిఎం కెసిఆర్ వెల్లడి**

నిజామాబాద్,నవంబర్16అక్షరం న్యూస్:–

రాష్ట్రంలో ఇండస్ట్రీల కోసం బ్రహ్మాండమైన పాలసీ తీసుకొచ్చి పెట్టుబడులు సమకూర్చుతున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. ఐటీ రంగంలో దూసుకుపోతున్నాం. త్వరలోనే బెంగళూరును దాటే పరిస్థితికి పోతున్నాం. పెట్టుబడులు పెరిగాయి, రాష్ట్ర ఆదాయం పెరిగిందన్నారు. అంతేకాకుండా నిజామాబాద్ లాంటి పట్టణాలకు ఐటిని విస్తరించామని అన్నారు. దీంతోఎ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు వచ్చాయన్నారు. తెలంగాణ వచ్చిన నాడు మన ర్యాంకు ఇండియాలో 19 ఉండే. ఇవాళ 3 లక్షల 18 వేలతో తసలరి ఆదాయంలో ఇండియాలో నంబర్ వన్‌గా ఉన్నాం. ఈ పదేండ్ల కష్టంతో అక్కడి దాకా వచ్చాం అని కేసీఆర్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

మన వద్ద నీటి తిరువా రద్దు చేశాం. ఏడాదిన్నర లోపే కరెంట్ సమస్యను పరిష్కరించుకున్నాం. 24 గంటల కరెంట్ రైతాంగానికి ఫ్రీగా ఇస్తున్నాం. రైతుబంధు అనే పథకం గురించి జమానాలో వినలేదు. గత గవర్నమెంట్ రూపాయి ఇవ్వలేదు.. ఆలోచించలేదు. మొట్టమొదటిసారి రైతుబంధును పుట్టించిందే కేసీఆర్. ఈ పథకం కింద పెట్టుబడి సాయం అందుతుంది. రైతులు పండించిన ధాన్యాన్ని కొంటున్నాం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే వారంలోపే 5 లక్షల బీమా ఇస్తున్నాం. వీటితో రైతుల ముఖాలు తెల్లవడుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు. రైతుబంధు దుబారానో లాభమో రైతులు తేల్చాలి. మూడు గంటల కరెంట్ సరిపోతదని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. 24 గంటల కరెంట్ ఉండాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. రైతులందరూ 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకోవాలని రేవంత్ అంటున్నారు. 3, 5 హెచ్‌పీ మోటారు ఉంటది రైతుల వద్ద. ఇప్పుడు 10 హెచ్‌పీ మోటార్ ఎవడు కొనియ్యాలా..? వాడి అయ్యా కొనియ్యాల్నా.. యాడికెల్లి రావాలి. మన వద్ద 30 లక్షల మోటార్లు ఉన్నాయి. ఆలోచించాలి. కరెంట్ బిల్లు ఏంది.. ఎన్ని అవస్థలు.. ఎన్ని లంచాలు గతంలో. ఇవాళ ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలడం లేదు. ఏ బాధ లేదు. మంచిగా రైతు పండించుకున్నంత చేతికి డబ్బులు వస్తున్నాయి. ఈ పద్ధతి పోవాలని అంటున్నారు కాంగ్రెసోళ్లు. వారు చాటుకు చెప్తలేరు.. టీవీ ఇంటర్వ్యూల్లో భాజప్తా చెబుతున్నారు. వీటి గురించి ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. ఎన్నికలు రాగానే ఆగమాగం కాకుండా.. ఈ పదేండ్ల బీఆర్ఎస్ పాలనను, 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనను బేరిజు వేసుకుని, ఆలోచించి ఓటేయాలని సీఎం కేసీఆర్ సూచించారు.మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అవుతుంది. కానీ ప్రజాస్వామ్య పక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదు. ప్రజాస్వామ్య పరిణితి చెందిన దేశాలు ముందుకు దూసుకుపోతున్నాయి.

ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు. ఆలోచన చేయాలి. మంచేదో చెడేదో గుర్తించాలి. ప్రజలు గెలిచినప్పుడే వారి ఆకాంక్షలు నెరవేరుతాయి అని కేసీఆర్ అన్నారు. ఈ రోజు బీఆర్ఎస్ తెలంగాణ తెచ్చిన తర్వాత మీ ఆశీర్వాదంతో ప్రభుత్వానికి వచ్చి పదేండ్ల నుంచి పరిపాలన చేస్తున్నాం. ఈ పదేండ్లలో ఏం జరిగింది..? 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగింది..? అనేది బేరీజు వేయాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో నిధులు, నీళ్లు లేవు. కరెంట్ లేదు. రైతులు, చైనేతల ఆత్మహత్యలు. వలసలు పోవుడు. చాలా భయంకరమైన బాధలు. మూడు నాలుగు నెలలు మెదడు కరగదీసి, ఒక ప్రణాళిక వేసుకున్నాం. చెట్టు ఒకడు, గుట్టకు ఒకడు ఉన్నాడు. ఇవన్నీ గమనించి పేదల సంక్షేమం కోసం చర్యలు తీసుకున్నాం కేసీఆర్ తెలిపారు. వ్యవసాయ స్థిరికరణ జరగాలని రైతులను బాగు చేసుకున్నాం. రైతు బాగుంటే గ్రామం చల్లగా ఉంటుంది.. గ్రామం బాగుంటే దేశం చల్లగా ఉంటుందని రైతులను ఆదుకున్నాం. పెన్షన్‌ను 200 నుంచి రూ. 2 వేలకు పెంచుకున్నాం. సమాజానికి బాధ్యత వహిస్తున్న ప్రభుత్వమే వారిని కాపాడాలని అధికారులకు చెప్పాను. అప్పుడు లెక్కలేసి.. రూ. 600 సరిపోతది అన్నారు. ఈ పేదోళ్ల వద్దనే కొసరల్నా అని పెన్షన్ వెయ్యి చేసుకున్నాం. సంపద పెరుగుతున్న కొద్ది పెన్షన్లు పెంచుకుంటూ పోయాం. అంతే కాకుండా కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలు అమలు చేశాం అని కేసీఆర్ తెలిపారు.

# ఓటమి భయంతో కడియం నీచమైన ఆరోపణలు చేయడం తగదు

**స్టేషన్ ఘనాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర**



జనగామ జిల్లా /రఘునాథపల్లి, /( అక్షరం న్యూస్ )నవంబరు 16: స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గం నుండి ఇప్పటి వరకు మహిళ ఎమ్మెల్యే కాలేదని, ఇప్పుడు 30 మహిళను ఎమ్మెల్యేగా ఎన్నుకునే అవకాశం నియోజకవర్గం ఓటర్లకు వచ్చినందున ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్టేషనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆమె రఘునాథపల్లి మండలంలోని వెల్లి, అశ్వరావుపల్లి, జాపరగూడ,కుసుంబాయితండా, రామన్నగూడెం, ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారయణపురం, ఇబ్రహీంపూర్ గ్రామాలలో ప్రచారం చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు చేసిన ప్రచారానికి ప్రజల నుంచి భారీ ఎత్తున స్పందన లభించింది. మహిళలు బతుకమ్మలు, కోలాటాలు, మంగళహారతులతో, నాయకులు, కార్యకర్తలు డోళ్లు, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పలు గ్రామాలనుండి బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ చేరగా వారికి సింగపురం ఇందిర కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ కడియం శ్రీహరి 30 సంవత్సరాల నుండి మం త్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉండి ఇప్పటి వరకు నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండని కడియం శ్రీహరి ప్రజలను కోరడం సిగ్గు చేటని, అవకాశం ఇస్తే ఉన్నది ఊడ సకపోతాడని ఆమె అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన సోనియా గాంధీతో పాటు దళితుడిని సిఎంగా చేసానని రెండు సార్లు ప్రజలను మాయ మాటాలతో మోసం చేసి సీఎం పదవి చేపట్టిన మాయల మరాఠి కేసీఆర్ను ప్రజలు మూడోసారి నమ్మితే నట్టేట ముంచుతాడని గుర్తించి, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఈ ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తున్న కడియం శ్రీహరికి ఓటమి చప్పదని ఆమె అన్నారు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన కేసీఆర్ మూడు గుంటల భూమి కుడా ఇవ్వలేదని, తన కూతురు కవిత, కొడుకు కేటీఆర్. అల్లుడు హారీష్ రావుకు మాత్రం కోట్ల రూపాయల విలువైన వందలమొత్తం ఎకరాలను కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమో ప్రజలే ఆలోచించుకోని బీఆర్ఎస్ కు తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద తెల్లరేషన్ కార్డు గల మహిళలకు ప్రతి నెల రూ. 2500, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ. 15 వేలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు సం వత్సరానికి రూ. 12వేలు, వరి పంటకు రూ. 500 బోనస్, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సాయం, యువ వికాసం కింద విద్యార్థులకు రూ. 5లక్షల విద్యా భరోసా కార్డు చేయూత పథకం కింద నెలకు రూ. 4వేల ఆసరా పెన్షన్లు, రూ. 10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా. ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారం చేపట్టిన మొదటి రోజు నుండే విజయవంతంగా అమలు చేసా మని. రాష్ట్రంలో కాంగ్రెస్కు పట్టం కట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చు కోవాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్. లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కోళ్ల రవి, గాదె రమేష్, బాల్ రెడ్డి, లింగాజీ, కావటి భాస్కర్, కర్నె అశోక్. రాసమల్ల యాదగిరి, బత్తిని మల్లేష్, సుదర్శన్, నీలం యువరాజ్, రాజకుమార్. ఎంపిటీసీలు గు గులోతు రేనా,కొంరెల్లి, పెర్నే ఉషరవి పాల్గొన్నారు..

# మతపిచ్చి బిజెపిని చెత్తకుప్పలో వేయండి

- **బిజెపి, కాంగ్రెస్‌లకు బుద్ది చెప్పండి**
- **50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేమీ లేదు**
- **పెన్‌గంగ అంటూ హామీలు ఇచ్చిమోసం చేసిన ఘనులు**
- **ఆదిలాబాద్ సభలో బిఆర్ఎస్‌కే ఓటేయాలని సిఎం కెసిఆర్ పిలుపు**



ఆదిలాబాద్,నవంబర్16 అక్షరం న్యూస్

బిజెపి, కాంగ్రెస్‌లతో దేశానికి రాష్టానికి ఒరిగిందేమీ లేదని సిఎం కెసిఆర్ అన్నారు. ఈ రెండు పార్టీలను అధికారానికి దూరంగా పెట్టాలన్నారు. బిఆర్ఎస్ మాత్రమే నిఖార్సయిన ప్రజల పార్టీ అంటూ..మరోమారు బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. మతపిచ్చిలేపే బీజేపీని చెత్తకుప్పపై పారేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. బీజేపీకి ఓటువేస్తే ఓటేస్తే మోరీల పారేసినట్లేనని.. కాంగ్రెస్‌కు వేయడం కూడా ఇంకా వేస్టేనని అన్నారు. ఆదిలాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. జోగు రామన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '50 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ లోయర్ పెన్‌గంగా అని ఊరించారు. ప్రతి ఎలక్షన్‌లో ప్రామిస్ చేసుడే. ఒకే ఒక్కడు జోగురామన్న తన మాట నెలబెట్టుకొని చనకా కొరటా బ్యారేజీని పూర్తి చేయించాడు. ఆదిలాబాద్ చరిత్రలో ఎవరూ చేయలేదు. జోగు రామన్న ఒక్కడే నా వెంబడి పడి.. నన్ను కూడా పెన్‌గంగ కాడికి తీసుకువచ్చి చనకా కొరటా చేయిస్తున్నడు. దాదాపు పంపుహౌస్‌లు, కాలువలు పూర్తయ్యాయి. డిస్ట్రిబ్యూటరీ కాలువలు తవ్వుకుంటున్నాం. మంచిగా 50–51వేల ఎకరాలకు నీళ్లు వస్తయ్. చనకా కొరటా కాలువ నుంచే పిప్పల్‌కోట్ రిజర్వాయర్‌కు లింక్ ఇచ్చుకుంటే బ్రహ్మాండంగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ జమానలో 8వేల ఎకరాలు పారలే. జోగు రామన్న వచ్చి కాలువలను రిపేర్ చేయిస్తే చివరిదాకా నీళ్లు అందుతున్నయ్. కాంగ్రెస్ పట్టించుకోని వాటిన్నంటిని బీఆర్ఎస్ చక్కదిద్దింది. చెడగొట్టినవన్నీ మంచిగ చేస్తున్నది. కాంగ్రెస్ జమానలో కరెంటు లేదు. తెల్లందాక కొద్దిగా.. పొద్దందాక కొద్దిగా.. లోవోల్టేజీ.. మోటలు కాలడం అనేక బాధలు ఉండేది. జోగు రామన్న ఉత్తమమైన వ్యక్తి. సామాన్యమైన వ్యక్తి. ఎమ్మెల్యే అంటే పకర్ లేదు. పొద్దంతా ఆయన ఇంటినిండా జనం జాతరలే ఉంటది. అద్భుతంగా ప్రజల్లో కలిసుండే వ్యక్తి. జోగురామన్నను మెజారిటీతో గెలిపించాలి. ఆయన ఆదిలాబాద్‌కు చాలా తీసుకువచ్చాడు. సార్ మా జిల్లాలో ఇంజినీరింగ్ కాలేదని నాతో కొట్లాడి ఇంజినీరింగ్ కాలేజీ తెచ్చాడు. అగ్రికల్ కాలేజీ, పాలిటెక్నికల్ కాలేజీ తెచ్చిండు. ఆదిలాబాద్ అభివృద్ధి కావాలంటే జోగు రామన్నతో అయితది ఇంకెవడితో కాదు' అన్నారు. బీజేపీ భారతదేశంలో 150 మెడికల్ కాలేజీలు పెడితే తెలంగాణకు ఒక్కటీ ఇవ్వలేదు. నవోదయ విద్యాలయాలు జిల్లాకోటి ఇవ్వాలని చట్టం ఉన్నా ఇవ్వలేదు. ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటుకూడా బీజేపీకి ఎందుకు వేయాలి? ఇవాళ బీజేపీకి ఓటువేస్తే మోరీలపరేసినట్లే అవుతుంది. వేస్ట్ తప్పా మనకు పనికివచ్చే గవర్నమెంట్ కాదు. ఈ రోజు హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అన్నదమ్ముళ్ల కలిసి ప్రేమతో ముందుకెళ్లే రాష్ట్రం ఇది. సదర్మాట్‌ను నిజాం రాజు కట్టాడు. ఎన్నో చెరువులు కట్టించారు. అందరం ఆనాటి నుంచి ఈనాటి దాకా కలిసున్నాం. ఇప్పుడు కలిసే ఉండాలి. మతపిచ్చిలేపే బీజేపీని చెత్తకుప్ప మీద పారేయాలి. బీజేపీకి ఒక్కవోటు వేసిన వేస్టే. కాంగ్రెస్‌కు వస్తే ఇంకా వేస్టే. రాబోయే రోజు ప్రాంతీయ పార్టీలదే. గ్యారంటీగా రాసిపెట్టుకోండి. వచ్చేతాప మోదీకి మెజారిటీ రాదు. సంకీర్ణ ప్రభుత్వమే వస్తది. అసెంబ్లీలోనే కాదు.. పార్లమెంట్ సీటు కూడా ప్రతీ ఒక్కటీ గెలవాలి. అప్పుడు మన తడాఖా ఢిల్లీలో చూపించే అవకాశం వస్తది. మన హక్కులన్నీ పరిరక్షించబడుతయ్. ఇవన్నీ గమనంలో పెట్టుకొని మంచి మనసుతో పెద్ద మెజారిటీ ఇచ్చి జోగురామన్నను గెలిపించాలని కోరుతున్నట్లు తెలిపారు. సభలో జోగు రామన్న, వేణుగోపాలాచారి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ది తెలంగాణతో పేగుబంధం

- **కాంగ్రెస్‌ను చూస్తే ఊసరవెల్లికి కూడా సిగ్గే**
- **రైతుబంధు లాంటి పథకాలను వద్దంటున్న కాంగ్రెస్**
- **కోరుట్ల ప్రచారంలో విమర్శలు గుప్పించిన కవిత**

**కోరుట్ల,నవంబర్16 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీని చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని, ఆ పార్టీ నాయకులు అన్ని రంగులు మార్చుతారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తో కలిసి ఆమె వెల్లుల్ల గ్రామం, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ' ప్రభుత్వాలు వస్తుంటాయి. పోతుంటాయి. కానీ తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్ పార్టీది పేగు బంధం. తెలంగాణను పుట్టించింది, రైతు బంధు, బీడీ కార్మికులకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మిని ప్రారంభించింది సీఎం కేసీఆర్' అని పేర్కొన్నారు. 'ఎన్నికలప్పుడే రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి వస్తారు. అందుకే ఆయనకు నేను 'ఎలక్షన్ గాంధీ 'అని పేరు పెట్టాను. ఆయన మొహబ్బత్ కా దుకాణ్ (ప్రేమను పంచుతాం) అని హిందీలో అంటే హిందీ రాని రేటెంత రేవంత్ రెడ్డి రాహుల్ దుకాణ్ అంటున్నారని దుకాణం తెరిచి సీట్లన్ని అమ్ముకున్నారని' వ్యాఖ్యానించారు. వచ్చేది సీఎం కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీతో ఒక్క అణాపైసా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. తెలంగాణను ఆంధ్రలో కలిపిన పాపం కాంగ్రెస్ పార్టీదేనని ఆరోపించారు. 1969లో తెలంగాణ కావాలని అడిగితే 369 మందిని కాంగ్రెస్ కాల్చిచంపిందని, మనల్ని కష్టపెట్టిన వారికి ఓటేస్తే మోసపోతామని అన్నారు. కేసీఆర్ బీమా పథకాన్ని బీజేపీ నాయకులు అవహేళన చేస్తున్నారని, అటువంటి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మనకు అవసరమా అని ప్రశ్నించారు. మంచి చేస్తున్నవాళ్లను కాదని ఇతరుల వైపు చూడవద్దని కోరారు. సీఎం కేసీఆర్ కంటే గొప్పగా ఆలోచన చేసేవారు, పనిచేసేవారు ఎవరూ లేరని స్పష్టం చేశారు.

రైతులను అవమానించే రేవంత్ రెడ్డి రైతుల గురించి ఏం ఆలోచన చేస్తారని అన్నారు. ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని, రైతు బంధు రాదని, ధాన్యం కొనుగోలు డబ్బులూ రావని స్పష్టం చేశారు. తెలంగాణ వస్తే కరెంట్ రాదని ఉమ్మడి రాష్ట్రం చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని, అలాంటి అపోహలను పటాపంచలు చేసి దేశంలోనే తెలంగాణను కేసీఆర్ అగ్రగామిగా నిలిపారన్నారు. తప్పుడు పార్టీకి ఓటేస్తే కరెంటు రాదని, కాంగ్రెస్ పాలిస్తున్న కర్నాటకలో అదే పరిస్థితి నెలకుందని గుర్తు చేశారు. పేద ప్రజల పట్ల ఆలోచన, రైతన్నల బాగు కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదాన్ని సీఎం కేసీఆర్ పూర్తిగా సాకారం చూస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 73 లక్షల ఎకరాలకు నేరుగా సాగునీరు అందిస్తున్నామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పూర్తయితే మరో 50 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని వివరించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609